స్థాపితము 1926 రిజిష్టర్ నెం.-92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 152 * హైద్రాబాద్ 9—6—1963 ఆదివారము * 6 పేజీలు 10 నయాపైసలు

102307

ఆదాయం పన్ను ఎగవేత: నటీనటులు

మద్రాసు, జూన్, 8

నటీనటులకు ఫిలిం నిర్మాతలు చెల్లించే మొత్తాల్లో నాల్గోవంతు మాత్రమే బైటపెట్టబడుతున్నందున ఆదాయంపన్నుఎగవేతద్వారా ప్రభుత్వానికి చాలా నష్టం వస్తున్నదనీ కాగా నిర్మాతలు నటీనటులకిస్తున్న యావత్తు మొత్తాన్ని తెలుసుకోడములో సహకరించేట్లయితే ప్రభుత్వము నిర్మాతలకు కూడా మద్దతుగా నిలువగలదనీ ఈ విషయంలో సహకరిస్తే నటీనటు లెవరూకూడా ఇక నిర్మాతలకు పరతులు విధించే స్థితిలో ఉండరనీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ సౌతిండియన్ ఫిలిం ఛేంబర్ వారిచ్చిన విందు సందర్భముగా ఈరాత్రి సూచించారు.

త్వరలో ప్రారంభం
ప్రసాద్ జనరల్ స్టోర్స్
ఆనంద భవన్ ప్రక్కన
కింగ్స్‌వే - సికింద్రాబాద్ - ఎ. పి.
(ప్రో॥ అజంతా కూల్ డ్రింక్స్ సికింద్రాబాదు)

పాకిస్థాన్ బడ్జెట్‌లో 55 శాతం రక్షణవ్యయం

34022 మంది విదేశీయులకు బ్రిటిష్ పౌరస్వత్వం

లండన్, జూన్ 8

కామన్వెల్తు తదితర దేశాలకు చెందిన 34022 మందికి 1962లో బ్రిటిష్ పౌర స్వత్వం ఇవ్వబడినట్లు ఇక్కడ వెల్లడించబడిన లెక్కల వల్ల, తేలింది. తటస్థీకరణ వల్ల, భర్త పౌరస్వత్వాన్ని బట్టి, మైనర్లుగా నమోదైనందున, బ్రిటిష్ కంపెనీలో విదేశాలందు పని చేస్తున్న కారణాన ఈ బ్రిటిష్ పౌరస్వత్వం ఇవ్వబడింది. ఇలా బ్రిటిష్ పౌర స్వత్వం పొందిన వారిలో అత్యధికులు- 10564 మంది- భారతీయులే. 4120 మంది పాకిస్తానీలు, 3724మంది దక్షిణాఫ్రికన్‌లు 2178 మంది చైనీయులు కూడా బ్రిటిష్ పౌర స్వత్వం పొందారు.

అన్నిగుంట కాల్వకు తల్లి-బిడ్డ బలి

జహీరాబాద్, జూన్ 8

జహీరాబాద్ తాలూకాకు చెందిన అన్నిగుంట గ్రామంలోని తల్లిబిడ్డ నాలుగురోజుల క్రితం పూరిలోని కాల్వలో ప్రమాదవశాత్తు పడి కొట్టుకుపోయినట్లు నేటికక్కడికి తెలియవచ్చింది. నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన తల్లి తన బిడ్డతోసహా బట్టలుతుకుకొనుటకు కాల్వ వద్దకువచ్చినదని ఆ సమయంలో దానిలోని నీరు లోతుగా లేదని తల్లి తన పని చూసుకొంటుండగా బిడ్డ ఆమె దాపులలోనే ఆడుకొంటుండగా వచ్చిన ప్రవాహపు తాకిడికి తట్టుకోలేక వారిద్దరు దానిలో కొట్టుకుపోయారని వార్తలో తెలుపబడినది. వారిద్దరి శవాల జాడ యింత వరకు తెలియదని దానిలో వివరించబడినది.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీకి సహకరించాలని న్యూయార్క్ టైమ్స్ పత్రికసమర్థన

న్యూయార్కు, జూన్ 8

బొకారో ఉక్కు కర్మాగారం విషయంలో ఇండియాకు సహాయం చేయకపోవడం గొప్పతప్పిదం కాగలదన్న ప్రెసిడెంట్ కెన్నడీ అభిప్రాయంతో న్యూయార్కు టైమ్సు పత్రిక ఏకీభావాన్ని వ్యక్తపరిచింది.

ఆ పత్రిక తన సంపాదకీయంలో యిలా వ్రాసింది:

అమెరికా సహాయంతో బొకారో వద్ద ప్రభుత్వరంగంలో భారీ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పడానికై ఇండియా రూపొందించిన ప్రణాళికలను ఇటీవల అమెరికా ఉక్కు కార్పొరేషన్ కొనసాగించిన సర్వేలో పరిశీలించినది.

ముడిసరుకులు లభ్యంఅయ్యే విషయంపట్ల అమెరికా పరిశీలకులు అనుమానాన్ని వ్యక్తపరిచారు: రైలు రోడ్డు రవాణా కొరత ఉన్నదనివారు పేర్కొన్నారు. మిల్లు ప్రాంతములో విస్తృతముగా గృహవసతి యితర సౌకర్యాల అవశ్యకతను పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టును నిర్మించడానికి, నిర్వహించడానికి శిక్షితులైన భారత సిబ్బంది కొరత ఉన్నదని పరిశీలకులు తెల్పారు.

ఇవి చాలా తీవ్రమైన కొరతలయినప్పటికీ, ఈ సమస్యలు పరిష్కరించడానికి అసాధ్యమైన వేమీ కావు. అమెరికా ఉక్కు కార్పొరేషన్ కూడా అసాధ్యమనీ చెప్పనూలేదు.

నిర్మాణ విషయంలో, నిర్వహణ విషయములో అమెరికన్ల అనుభవాన్ని వినియోగించుకోవచ్చు.

ఈ మిల్లుకు అమెరికా ప్రారంభంలో 512,000,000 డాలర్లు అప్పు యిస్తుంది. తర్వాత మరికొంతఇస్తుంది. ఇది చాలాపెద్దమొత్తం ఈ ప్రాజెక్టు సక్రమ గాప్రణాళికాబద్ధంగా రూపొందించి, నిర్మించి, నిర్వహించడములో తగు సమ్మతము లేకుండానే అమెరికా, ఇంత పెద్ద మొత్తం అప్పుఇవ్వాలని అభిలషించారు.

అధికముగా ఉక్కుఉత్పత్తి జరుగకుండానే తన ఆర్థికాభివృద్ధిని ఇండియా కొనసాగించజాలదు. ప్రస్తుతం ఏటా 6మిలియను టన్నుల ఉత్పత్తి అవుతుంది. మూడు,నాలుగు ఏళ్ళలో 18 మిలియన్ టన్నులఉత్పత్తి అవసరం ఉంటుంది.

విదేశమారకం వల్లపొందే ముడిసరుకులకన్న భారత ముడిసరుకులను, కార్మికులను వాడటం వల్లనే ఉత్పత్తి జరిగితే భారతదేశ అవసరాలు తీరవచ్చు. ఈ విషయంలో మె. ఆర్. డి. తాతా కూడా సానుకూలముగానే చెప్పారు.

కమ్యూనిస్టుచైనా సవాలును ఎదుర్కొనడానికిగాను ఇండియా సైనికముగా పటిష్ఠం అయ్యేందుకు అమెరికా భారీఎత్తున సహాయంచేయడానికి తలపెట్టింది. బొకారోకు సహాయం చేయకపోకడం గొప్పతప్పిదం కాగలదన్న ప్రెసిడెంట్ కెన్నడీతో మేము ఏకీభవిస్తున్నాము.

నిరుటికన్న 10 కోట్ల ఖర్చు హెచ్చింపు

పాక్ శాంతిభద్రతల రక్షణకు విదేశాలమీద ఆధారపడి లాభంలేదని గ్రహించారట

రావల్పిండి, జూన్ 8

వర్తమానార్థిక సంవత్సరానికి పాకిస్తాన్ బడ్జెటులో రక్షణశాఖ వ్యయము మరో పదికోట్లు పెంచబడింది. పాకిస్తాన్ సేనలను సర్వసన్నద్ధము చెయ్యడానికి ఈరక్షణ వ్యయము హెచ్చింపు ఉద్దేశించామని ఆర్థికమంత్రి మహ్మద్ షోయబ్ తెలిపాడు.

పాకిస్తాన్ బడ్జెటులో క్రిందటేడు రక్షణ వ్యయము 102.54 కోట్లు ఉండగా ఈయేడాది ఈమొత్తాన్ని 112.54 కోట్లకు పెంచారన్న మాట.

పాక్ ఆర్థిక మంత్రి షోయబ్ 63-64 బడ్జెటును నేడు జాతీయఅసెంబ్లీలో ప్రవేశపెట్టాడు. యీ యేడు రక్షణ వ్యయము మొత్తం ఆదాయంలో 51 శాతము ఉంటుందన్నాడు. పాకిస్తాన్ ప్రభుత్వము ఆదాయం 224కోట్లు దాటగలదని బడ్జెట్ అంచనానుబట్టి తెలుస్తున్నది. కిటెన్యూ వ్యయము భాతా 207.75 కోట్లు ఉంది. దీని దృష్ట్యా చూస్తే రక్షణ వ్యయం 55 శాతము వరకూ ఉంటుందన్నమాట.

ఈ రక్షణ వ్యయంలో అమెరికా నుండి ఇతర విదేశాలనుండి పాకిస్తాన్‌కు అందిన సైనికసహాయము ఆయుధసహాయం తక్కువకు తీసుకోబడలేదని షోయబ్ చెప్పాడు. గత సంవత్సరం విదేశాంగ విభాగములో పాకిస్తాన్ క్లిష్టత నెదుర్కొన్నట్లు కూడా చెప్పాడు.

పాకిస్తాన్ శాంతిభద్రతల రక్షణకు ఇతరుల వాగ్దానాల మీద ఆధారపడిలాభం లేదనీ స్వశక్తిమీద ఆధారపడాల్సిందేనని పాకిస్తాన్ గ్రహించిందట. అందువల్ల పాకిస్తానులో సేనల శక్తిసామర్థ్యాలను రక్షణ ఉత్పత్తులను పెంచడానికి పూనుకోబడుతున్నదట.

షోయబ్ నేడు ప్రవేశపెట్టిన పాకిస్తాను బడ్జెటు మూలధనం 373.89 కోట్లుంది. దీనిలో విదేశీ ఋణాలు, గ్రాంట్లు మొత్తం 281.43కోట్ల వరకూ-అంటే 75 శాతం ఉన్నాయి.

భారత అధికారులపై "పీపుల్స్ డైలీ" చింత ఆరోపణ

పెకింగ్, జూన్ 8

ఇండియాలోని చైనా దేశస్థులను పీపుల్స్ రిపబ్లిక్‌కు వెళ్లమనే బదులుగా తైవాన్‌కు వెళ్లవలసిందిగా భారత అధికారులు "బలవంతం" చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, "రెండు చైనాలు" ఉన్నాయని మాట్లాడుతున్నారనీ కమ్యూనిస్టు పార్టీ పత్రిక పీపుల్స్ డైలీ నేడు ఆరోపించింది.

స్వదేశానికి వెళ్ళే మొదటి రెండు గ్రూపులలో 250 మందిని చైనీయులను ఇండియా మాతృదేశానికి వెళ్ళనీయకుండా నిరోధించిందని ఆ పత్రిక ఆరోపించింది.

అలాయ్ ఉక్కుప్లాంటు కొలిమికి శంకుస్థాపన

దుర్గాపూర్, జూన్ 8

భారతదేశంలోకెల్ల పెద్దదయిన అలాయ్ ఉక్కుప్లాంటుకు చెందిన ఉక్కుకొలిమికి నేడు కేంద్ర భారత భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం శంకుస్థాపన కావించారు.

67 కోట్ల ఖర్చు అంచనాతో ఏర్పాటయ్యే ఈ కర్మాగారం 1964 అక్టోబరునుండి ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఉక్కుకొలిమి శుద్ధి విభాగములో కార్బన్, అలాయి, ఇంజనీరింగు పరికరాలు, ప్రత్యేక నాణ్యతగల ఉక్కు, స్టెయిన్ లెస్ స్టీల్, ఇతర నాణ్యతగల గ్రేడ్ ఉండే అలాయ్‌లు ఉత్పత్తి అవుతాయి.

మూడో ప్రణాళికాంతానికి 200 వేల టన్నుల ప్రత్యేక ఉక్కుఅవసరమనీ నాల్గో ప్రణాళికలో మామూలు ఉక్కుఉత్పత్తి రెట్టింపుకాగా ప్రత్యేక ఉక్కుఉత్పత్తి రెట్టింపునకు మించి ఉత్పత్తి అవుతుందనీ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

అలాయ్ ఉక్కుకర్మాగారం జనరల్ మేనేజరు డా॥ డి. సి. భట్టర్జీ ఉక్కు వేడిచేసే కొలుములన్నీ 95 శాతం విద్యుత్తు తర్కు కొలుములుగానే ఉంటాయన్నారు. ఇవి భారత దేశంలోకెల్ల పెద్దవన కూడా తెలిపారు.

నేటి ఉదయం దుర్గాపూర్ వచ్చిన కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రేపు కలకత్తా వెళ్ళుతారు.

కోలారు బంగారు గనుల మూసివేత!

బంగారం ఉత్పత్తిరేటు తగ్గించే ప్రయత్నాలు ఫలించని పక్షంలో

మద్రాస్, జూన్ 8

బంగారం ఉత్పత్తి ఖర్చు తగ్గించడానికి తాను కావిస్తున్న ప్రయత్నాలు ఫలించకపోతే మైసూరు రాష్ట్రంలోని కోలారు బంగారు గనులు మూసివేయ బడతాయని నేడు కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి సూచించారు. కోలారు గనుల్లో బంగారం ఉత్పత్తి రేటు తులం రు. 128 ఉంటున్నదనీ అంతర్జాతీయ రేటు రు. 62.50 అనీ ఆయన అన్నారు.

ఒక వేళ కోలారు బంగారుగనుల్ని మూసివేసే పరిస్థితి ఏర్పడితే అందులో పనిచేసే వారందరికీ ఇతర పరిశ్రమల్లో స్థానం చూపబడుతుందనీ శ్రీ మురార్జీ హామీ ఇచ్చారు.

హిందూస్థాన్ కామర్స్ ఛేంబర్ సమావేశంలో నేడు శ్రీ మురార్జీ ప్రసంగిస్తూ బంగారం కంట్రోల్ నిబంధనల్ని సమర్థించారు. బంగారము కంట్రోలు వల్ల కొందరికి ఇబ్బంది కలిగిన మాట వాస్తవమేనని దేశార్థికాభ్యున్నతి ముఖ్యమో లేక కొందరికి కలిగే ఇబ్బంది తొలగింపే ముఖ్యమో ఆలోచించుకోవాలని అన్నారు.

భారత దేశ లో గణనీయంగా బంగారం ఉత్పత్తి సాగడమే లేదనీ కోలారు బంగారు గనుల్లోనైనా ఏటా 1టిన్నర కోట్ల విలువగల బంగారమే- అధిక రేటుకు- ఉత్పత్తి అవుతున్నదనీ శ్రీ మురార్జీ ప్రస్తావించారు.

భారత దేశంలోకి దొంగతనముగా రవాణా అవుతున్న బంగారు పదేళ్ళ క్రింద 20 కోట్ల విలువ గలదిగాఉండేది ఇటీవలి కాలంలో అది 50-60 కోట్ల విలువ వరకూ హెచ్చిందని శ్రీ మురార్జీ తెలిపారు.

ఇలాగే సాగనిస్తే మరో బడాదేశ్ళలో దొంగ బంగారం వ్యాపారం 100 కోట్ల విలువకు పెరుగగలదంటూ శ్రీ మురార్జీ ప్రతి ఏటా 50 కోట్ల దాకా విదేశీ ద్రవ్యం యీ దొంగ బంగారం వ్యాపారం రూపంగా వృథా అవుతుందే ఏ మొహం పెట్టుకొని స్నేహ దేశాల్ని సహాయం కొరకు అభ్యర్థించాలని ప్రశ్నించారు. అందువల్ల దొంగ బంగారం వ్యాపారాన్ని నిరోధించక తప్పదన్నారు.

నగరంలో స్కూళ్ల అడ్మిషన్లకు యేర్పాట్లు

హైద్రాబాదు, జూన్ 8

నగరంలో ఇంగ్లీషు బోధనా భాషగల స్కూళ్ళలో తమ బిడ్డలను చేర్పుటకై వచ్చేవారి తలిదండ్రులు ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారికి తగు సహాయం చేసి అర్హతగల విద్యార్థులందరికి విద్యాసంస్థలలో ప్రవేశం లభించేట్లు చూడవలసిందని రాష్ట్ర విద్యాశాఖ విద్యాసంస్థల నిర్వహణాధికారులకు ఉత్తర్వులిచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియం సెక్షన్లు కొత్తగా తెరువబడ్డ విషయాన్ని తెలుపుతూ యీ అవకాశాన్ని వినియోగించుకోవలసిందని నగరములోని విద్యార్థుల తలిదండ్రులకు విద్యాశాఖ విజ్ఞప్తి చేసింది.

విద్యా సంవత్సరం మధ్యలో ఒక స్కూలునుంచి మరో స్కూలుకు పిల్లలను మార్చవద్దని, వారి బోధనా భాషను మార్చవద్దని విద్యార్థుల తలిదండ్రులకు విజ్ఞప్తిలో సలహా యివ్వబడినది.

సహకార పంచదార ఫ్యాక్టరీల క్రమాభివృద్ధి

న్యూఢిల్లీ, జూన్ 8

దేశములో కోఆపరేటివ్ పంచదార ఫ్యాక్టరీలు క్రమాభివృద్ధిని సాధిస్తున్నాయి. 1962-63 తెరకు పనికాలములో సహకార విభాగములో పంచదార సుమారు 4.75 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుందని అంచనా. క్రిందటి సంవత్సరము 4.70 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే తయారైందని గుర్తుంచుకోవాలి.

మొత్తము ఈ పంచదార పరిశ్రమలో 1961-62లో మొత్తం ఉత్పత్తి 26.8 లక్షల మెట్రిక్ టన్నులు ఉండే 1962-63లో అది 22 లక్షల టన్నులకు తగ్గిపోయినప్పటికీగూడా యీ పరిశ్రమలో సహకార రంగములో ఉత్పత్తి మట్టుకు హెచ్చింది. పెల్లంధర పెరగటంవలన పంచదార తెరకును పంచదార కంటే ఇతరమైన వాటిని తయారు చేయటానికి వినియోగించటము జరిగినప్పటికీ ఇది వెలుపడింది. సహకార రంగములో పంచదార ఉత్పత్తి అధికమైనందుకు సభ్యులు బాగా కృషిచేయటమే దానికి కారణం.

దేశములో ఉన్న 57కో ఆపరేటివ్ పంచదారఫ్యాక్టరీలలో 1962-63లో 41 ఫ్యాక్టరీలలో పంచదార తయారైంది. మిగత 16ఫ్యాక్టరీలుమరమ్మతు చేయబడుతున్నాయి. 1961-62 లో 34 ఫ్యాక్టరీలే పంచదారను ఉత్పత్తి చేశాయని గమనించాలి.

ఉస్మానియా బి.వి.ఎస్.సి. [ఎ. హెచ్] పరీక్షాఫలితాలు

ఉత్తీర్ణులైన అభ్యర్థుల జాబితా

మొదటిసంవత్సరం (ఐ. సి. ఎ. ఆర్)

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

1 3 4 9 12 14 15 21 25 27 34 38 49 53 54.

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు.

64 66 67 68 71 72.

కేవలం ఒక సబ్జెక్టులో ఫేల్ అయిన ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు పైహైయ్యర్ తరగతులకు ప్రమోట్ చేయబడ్డారు.

అయితే అయా సబ్జెక్టులలో పాసు అయితేగానీ హైయ్యర్ పరీక్షకు కూర్చోబాలరు.

35 ఎనిమల్ హస్బెండరీ, హైజీన్
40 అనాటమీ.
45 అగ్రికల్చరల్ ఎకనామిక్స్.
48 అగ్రికల్చరల్ ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్.

రెండవపరీక్ష (ఐ. సి. ఎ. ఆర్)

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు:

75 78 79 80 82 83 84 86 87 89 92 93 96 97 98 99 100

ఈ క్రింది నెంబర్లు గల అభ్యర్థులు ఎదురుగా పేర్కొనబడిన సబ్జెక్టులలో ఉత్తీర్ణులయ్యారు:

76 .... 1, 2, 4, మరియు 5.
77 .... 2, 4, మరియు 5.
81 .... 2, మరియు 5.
85 .... 2, 3 మరియు 5.
88 .... 1, 2, 4 మరియు 5.
90 .... 2 మరియు 3.
91 ... 2.
94 .... 1, 2, 3 మరియు 5.
95 .... 2, 3, 4 మరియు 5.
101 2
102 .... 1, 2, మరియు 3.
103 .... 1 మరియు 2.
104 .... 4. మరియు 5.

పైన పేర్కొనబడిన సబ్జెక్టులపరీక్షలు:

1 అనాటమీ పార్టు రెండు.
2 ఫిజియోలజీ పార్టు రెండు.
3 ఫార్మాకోలాజీ, మెటీరియా మెడికా.
4 పాథాలాజీ పార్టు ఒకటి.
5 బాక్టీరియోలాజీ పార్టు ఒకటి.

రెండవ సంవత్సరం

రోల్ నెం. 110 పరీక్ష పూర్తి చేశారు.

రోల్ నెం. 107 అనాటమీ, ఫిజియోలాజీలో ఉత్తీర్ణులయ్యారు.

రెండవ పరీక్ష (ఓల్డు)

రోల్ నెంబరు 109 మరియు 109 పరీక్ష పూర్తి చేశారు.

రోల్ నెంబరు 106 ఎనిమల్ హస్బెండరీలో ఉత్తీర్ణులయ్యారు.

మూడవ సంవత్సరం

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

112 117 118 124 127 134 135 139 141 146 152 153 154 155 157 160 165 166 168 170

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఎదురుగా పేర్కొనబడినసబ్జెక్టుల్లో ఉత్తీర్ణులయ్యారు.

113 .... 1 మరియు 3.
114 .... 1 మరియు 3.
115 .... 1 మరియు 3.
116 .... 1.
119 .... 1.
120 .... 1.
121 .... 1 మరియు 3.
122 .... 1.
123 .... 1 మరియు 3.
125 .... 1.
126 .... 1.
131 .... 3.
132 .... 1 మరియు 3.
133 .... 1 మరియు 3.
136 .... 1 మరియు 3.
138 .... 1.
140 .... 1 మరియు 3.
144 .... 3.
145 .... 3.
147 .... 1 మరియు 3.
149 .... 3.
151 .... 3.
156 .... 1 మరియు 3.
158 .... 1 మరియు 3.
159 .... 3.
161 .... 1 మరియు 3.
162 .... 1.
169 ... 1 మరియు 3.
171 .... 1.

సబ్జెక్టుల వివరాలు:

1 ఎనిమల్ హస్బెండరీ పార్టుమూడు.
2 మెటీరియా మెడికా మరియు పార్మకోలాజీ.
3 పాథాలాజీ, బాక్టీరియోలాజీ, ఇమ్యునోలాజీ.

[వివరి పేజీ చూడుడు.]

పాంజిలో అభివృద్ధి పథకాలకు 2 న్నర కోట్లు కేంద్రం కేటాయింపు

పాణిజీమ్, జూన్ 8

కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచేరి అభివృద్ధి పథకాల వినియోగానికి 2 కోట్ల 60 లక్షల రూపాయలు వర్తమాన సంవత్సరపు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించబడినదని అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

టెహరాన్‌లో తిరిగి ప్రదర్శనలు ప్రారంభం

టెహరాన్, జూన్ 8

దక్షిణ టెహరాన్‌లో జరుగుతున్న ప్రదర్శనలను చెల్లాచెదరు చేయడానికి గాలిలోకి నేరు కాల్పులు జరపబడ్డాయి.

టెహరాన్, పోరుగు పట్టణాలలో రెండురోజులుగా జరిగిన సంఘర్షణల అనంతరం పరిస్థితి ప్రశాంతమైనది. కానీ తిరిగి నేడుప్రదర్శనలు ప్రారంభమైనాయి.

రాజధానిలోని కీలక ప్రదేశాలలోటాంకులు, సాయుధ కారుల దళాలు నియమింపబడ్డాయి.

జీపులలో పోలీసులు, దళాలు మిషన్ గనుల సహాయంతో నగరంలో శాంతిభద్రతల పరిరక్షణానికి కృషి చేస్తున్నారు. ఎన్నడూ చలిపోయినట్లు ఇంతవరకు తెలియరాలేదు.

సైనికులుగా ముస్లింలు

చేరడానికి నిషేధమేమీలేదని స్పష్టీకరణ

హైద్రాబాదు, జూన్ 8

దేహదారుఢ్య కలిగి అర్హులైన ముస్లింలు సాయుధ దళాలలో చేరడానికేమీ నిషేధము లేదని భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ ఒక లేఖ ద్వారా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ప్రధాన కార్యదర్శికి స్పష్టము చేశారు.

జులై 30లోగా డోర్నకల్, నిర్మల్ మున్సిపాలిటీ ఉపఎన్నికలు

హైద్రాబాదు, జూన్ 8

వచ్చే నెలలో రెండు ఉపఎన్నికలు జరుగుతాయి, ఒకటి డోర్నకల్ మున్సిపాలిటీ, రెండవది నిర్మల్ మున్సిపాలిటీ.

జులై 30వ తేదీలోగా డోర్నకల్ మున్సిపల్ ఓటర్లు ఒక ప్రతినిధిని ఎన్నుకోవాలని కోరబడ్డారు. అలాగే నిర్మల్ మున్సిపల్ ఓటర్లు కూడా అదేతేదీలోపున ఎన్నుకోవాలి

జోగిపేటలో బహుళార్థ సంఘంచే చక్కెర పంపిణీ

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, జూన్ 8

జోగిపేట పట్టణములో బహుళార్థ సహకార సంఘంచే పంచదార ప్రతి కుటుంబానికి ఒక కిలో ప్రకారం పంపిణీ జరుగుచున్నది. కిలో ధర రు. 1-16 నష్టయి చేయుచున్నారు. మే, జూన్ నెలకోటా మాత్రమే తెచ్చినారు. ఏప్రిల్ మాసము కోటాగూడ విడుదలచేసినామని జిల్లా అధికారుల ప్రకటించారు. అయితే ఏప్రిల్ నెల కోటా ఎటుచూయమైందో అధికారులు ఆలోచించవలసి యున్నది. పరువాకపున్నమ సందర్భంలో చక్కెర సరిపోక కొన్ని గ్రామాలలో బ్లాకు మార్కెటు జరుగుచూనే యున్నది.

వ.ద్రాసు వద్ద నూనె శుద్ధి కర్మాగారం

నాల్గయిదేళ్లలో స్థాపించే ఆలోచన: కేరళ కోస్తాలో నూనె ఉత్పత్తి అవకాశాలు

త్రివేండ్రం, జూన్ 8

మద్రాసు సమీపాన తూర్పు కోస్తాప్రాంత మందొక నూనె శుద్ధి కర్మాగారము వచ్చే నాల్గయిదు సంవత్సరాలలో స్థాపించబడుతుందని కేంద్ర గనులు ఇంధనాలశాఖమంత్రి శ్రీ మాలవీయ నేడు సూచించారు.

శ్రీ మాలవీయ బుధవారంనాడు కొచ్చిన్ నూనె శుద్ధి కర్మాగార స్థలాన్ని సందర్శించారు.

కేరళ కోస్తాతీరములో నూనె జాడల విషయమై పరిశీలనలు జరిపేందుకు ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు కూడా శ్రీ మాలవీయ విలేఖరులతో అన్నారు. భౌగోళికముగా చూస్తే కేరళ కోస్తాప్రాంతములో నూనె లభించగలదని తోస్తున్నదనీ కాని ఆ నూనె ఉత్పత్తికై తగు ధనం అవసరము అనీ, ప్రభుత్వం అవకాశాలుపరిశీలిస్తున్నదనీ శ్రీ మాలవీయ అన్నారు.

ప్రధాని నెహ్రూ నేపాల్ పర్యటన రద్దు

తేజ్‌పూర్, జూన్ 8

తేజ్‌పూర్‌లోను, నేపాల్ ప్రాంతంలోనూ నిన్నటినుంచి వాతావరణం సరిగా లేనందున ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేపాల్ పర్యటనను రద్దు చేసుకోవలసి వచ్చింది. నేడు ఎడతెరపి లేకుండావర్షంపడింది.

కేంద్రమంత్రి పాటిల్ ఇంట దొంగతనం

న్యూఢిల్లీ, జూన్ 8

కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇంట గతరాత్రి దొంగలు పడ్డారు. ఆయన విదేశీ పర్యటనలో ఉన్నందున నష్టము అంచనా తెలియరాలేదు.

శ్రీ పాటిల్ నివాస భవనములోని పడక గదియందుగల రెండు అల్మారాలు తెరువబడి ఉన్నట్లుఇంటి నౌకరు చూసినట్లు పోలీసులద్వారా తెలుస్తున్నది. కబర్లలో పెట్టి భద్రపరుపబడిన నగదుకొంత దోరి చేయబడినట్లు అనుమానిస్తున్నారు.

ఐ. పి. సి. 457/380ల క్రింద కేసును పోలీసులు నమోదుచేశారు.

బ్రిటన్, రష్యాలతో సోఫన్నవాంగ్ చర్చలకు షరతులు

వియంటైన్, జూన్ 8

కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావో నాయకుడు ప్రిన్స్ సోఫన్నవాంగ్ బ్రిటన్, రష్యాల రాయబారులు యీ దేశాల ప్రతినిధుల పరోక్షంలో కలసి మాట్లాడడానికి అంగీకరించాడు. వాతి లావోస్ వ్యవహారపు తటస్థ సంఘం సమావేశం సభాధ్యక్షత రాజ్యాల ప్రతినిధులుగా మాత్రం వారితో సోఫన్నవాంగ్ చర్చించడట.

బ్రిటన్, రష్యాల రాయబారులు వియంటైన్‌లో జైలుదేరి నేరుగా తన రాజధాని ఖాట్నీకు రావాలేగాని మధ్యలో తటస్థవాసనేవాని జనరల్ కాంగ్లీ అధీనంలోనున్న మౌంగ్‌ఫాన్ విమానాశ్రయంలో ఆగరాదనికూడా ఆతను షరతు పెట్టాడు.

సమయానికి ఒక కుట్టుపడితే
ఎంతో మిగులుతుంది
పరిపూర్ణమైన సర్వీసు కావాలంటే
జు బట్టలను
ఫెనిషన్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనరునకు పంపండి
MENDING PATCHING DARNING...
AA



2 వ వారం

నేడు ఉ॥ 11-30 కు

ప్రత్యేక ఆట:

దేవాంతకుడు

(తెలుగు)

శా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి.

ప్రభాత్- హైదరాబాద్

4 వ వారము

ఎ. జి. ఫిల్మ్స్: 'ఏక్ రాజ్'

శా॥ జమున, కిషోర్‌కుమార్, ప్రాణ్, అగా, లలితాపవార్.

దర్శకత్వం: శక్తిసామంత్

సంగీతం: చిత్రగుప్త.

ప్యాలెస్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

17 వ వారం

అమరగాయనిని ఆనందించండి.

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్

(ఈస్ట్మన్ కలర్)

శా: భారతీరాయ్, ప్రదీప్‌కుమార్, రెహమాన్, బీనా, జీవన్, హాలెన్, మధుమతాజ్.

దర్శకత్వం: ఎమ్. సాదిక్. సంగీతం: రోషన్.

ప్రభాత్- హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

శోభకృత్ సం॥ జ్యేష్ఠ బ॥ విదియ
సా 4-34 మూల ఉ 6-31
ఉ శే వ 6-31 వరకు
సా వ 4-43 మొ: 6-25 వరకు
(శాలివాహన శకము: 19-3-1885)
9-6-1963 ఆదివారము

శోభకృత్ సం॥ జ్యేష్ఠ బ॥ తదియ
సా 5-15 పూ పా ఉ 8-2
సా వ 4-24 మొ: 6-4 వరకు
(శాలివాహన శకము: 20-3-1885)
10-6-1963 సోమ వారము

"వినుటకును గనుటకును సాధనము లయిన చెవియుఁ గన్నుఁ దన తన యంతన్ వినునుం గానను నేర్చునె మనః ప్రభావమునఁ గాక మనుజాధీశా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

9 జూన్ 1963

ఆది వారము

భిక్షుక వృత్తి నిరోధానికి శాసనము

—(o)—

పది సంవత్సరాల క్రిందట భిక్షుక వృత్తిని నిరోధించుట కొరకు రూపొందించిన శాసనము యింకను అమలులోనికి రాలేదు. హైదరాబాదు భిక్షుకవృత్తినిరోధక శాసనాన్ని ప్రస్తుతము తెలంగాణ ప్రాంతములో అమలు జరుపవలెనని ప్రభుత్వము అనుకొనుచున్నట్లు పత్రికా వార్తల వలన తెలియుచున్నది. అయితే యిన్ని సంవత్సరాల నుండి యీ శాసనము ఆచరణ లోనికి రాకపోవడానికి కారణము ప్రభుత్వము యీ శాసనాన్ని అమలు జరుపుటకు తగిన సమయాన్ని నిర్ణయించ లేకపోవడమే; యిప్పటికిని ప్రభుత్వము యెప్పటి నుండి యీ శాసనాన్ని అమలుజరుపవలెనను విషయాన్ని గురించి ఆలోచించుచునే యున్నదట. ఈఆలోచన, మీనమేషాల గణింపు మరికొన్ని రోజులు సాగగలదో లేక రోజులు గడచి సంవత్సరాలు నిండగలవో చెప్పలేము. కనీసము హైదరాబాదు పురపాలక సంఘము వారైనా భిక్షుక వృత్తి నిరోధము యొక్క అవశ్యకతను, అందుకొరకు అవసరమైన భిక్షుక వృత్తినిరోధక శాసనపు ప్రాధాన్యతను గుర్తించినట్లున్నది. రోజు రోజుకు అధికమైపోతున్న భిక్షుకవృత్తి "చీడ పురుగును" అరికట్టడానికి తగిన చర్యలను తీసుకొనవలెనన్న చో పురపాలక సంఘానికి శాసనపుఅండ ఉండక తప్పదు.

హైదరాబాదు, సికిందరాబాదు నగరవీధులలో వ్యాపించియున్న పరిస్థితులను గూర్చి మేము వ్రాసిన ప్రత్యేకమైన సంపాదకీయాలలో పదేపదే భిక్షుక వృత్తి ప్రమాదాన్ని గురించి హెచ్చరించియున్నాము. మా హెచ్చరికలు "బధిర శంఖారావము" కావడము విచారకరమైన సంగతి. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరములో యేరోజటికారోజు భిక్షుకుల సంఖ్య విపరీతముగా పెరిగిపోవుచున్నది. ప్రతివీధిలో, పెద్ద పెద్ద బజార్లలో, హోటళ్ల ముందట, బస్సుస్టాండుల దగ్గర రైలు స్టేషన్‌లలో యెక్కడ చూచినా భిక్షుకులే. వీధుల వెంబడి తిరుగుచున్న యీ బిచ్చగాళ్ళలో చాలా మంది రోగగ్రస్తులు; కుష్ఠురోగులు. రోడ్ల ప్రక్కనే, ఫుట్‌పాత్‌ల మీద, వీరి నివాసము. బిచ్చగాళ్లను, ప్రత్యేకించి కుష్ఠురోగులైన బిచ్చగాళ్లను వీధుల వెంబడి పొరలుచుండగా, యేడ్చుచుండగా, మూలుగుచుండగా చూడడము మరింత హృదయ విదారకము; బాధాకరము. రోడ్లవెంబడి తిరుగడము వలన నిజానికి బిచ్చగాళ్లకు కడుపు నిండదు. కానిప్రజలకుమాత్రము యిందువలన చాల కష్టాలు కలుగక తప్పవు. అసహ్యకరమైన దృశ్యాలను సహించడము మొదటి సమస్య; యిక రెండవ సమస్య ఆరోగ్యానికి సంబంధించినది. కుష్ఠురోగులు, రోగగ్రస్తులు వీధులవెంబడి బిచ్చలవిడిగా తిరుగుటవలన వ్యాధులు, అంటురోగాలు ప్రబలగలవు. ఇది మిక్కిలి ప్రమాదకరమైన విషయము ప్రభుత్వము, విశేషించి ఆరోగ్యశాఖాధికారులు, పురపాలక సంఘమువారు యీవిషయాన్ని సత్వరముగా పరిశీలించవలసి యున్నది

ప్రస్తుతము రాష్ట్రప్రభుత్వ సాంఘికసేవాశాఖవారు రెండు భిక్షుక గృహాలను నడుపుతున్నారు; ఒకటి మలకపేటలో, మరొకటి పురానా హవేలీలో. రెంటిలోను కలిసి 160 మంది కంటె యెక్కువ ఉండడానికి వీలులేదు. జంటనగరాలయందు కనుపించే భిక్షుకులను గమనించినపుడు యీ రెండు భిక్షుక గృహాలు యెంత మాత్రమును సరిపోవని స్పష్టము కాగలదు. ఈ రెండింటి స్థానములో 500 మందికిసరిపోయెడిఒక పెద్దభిక్షుక గృహాన్ని పురపాలక సంఘము స్థాపించవలెనని రాష్ట్ర ప్రభుత్వము యిటీవల సూచించినట్లు తెలియుచున్నది. ఈ పెద్ద భిక్షుక గృహాన్ని నడుపడానికి కావలసిన డబ్బును రాష్ట్రప్రభుత్వము భరించగలదట. పురపాలక సంఘమురాష్ట్రప్రభుత్వపుసూచనకు వెంటనే అంగీకారము తెలిపి, కార్యక్రమాన్ని ప్రారంభించగలదని నమ్ముచున్నాము భిక్షుకవృత్తి నిరోధక శాసనము అమలు కావడానికి యింకను ఆలస్యము జరుగదని ఆశించుచున్నాము.

భువనగిరిలోని కొన్ని థియేటర్లలో జాతీయ గీతాలాపనపట్ల అశ్రద్ధ

(గోలకొండ పత్రిక విలేఖరి)

భువనగిరి, జూన్ 8

అత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని దేశీయులలో జాతీయతను, దేశభక్తిని పెంపొందించాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వంవారు అన్ని సినిమా థియేటర్లలో జాతీయ గీతాలాపన సినిమా ముగిసిన పిమ్మట చేయవలసినదిగా ఆదేశించి ఉన్నారు.

కాని భువనగిరి టౌనులోని కొన్ని థియేటర్లలో మాత్రమే జాతీయగీతాలాపన అలక్ష్యంచడం శోచనీయం. ఇది దేశం యెడల అవిధేయతగా భావించబడుతుంది.

ప్రభుత్వాధికారులు ఉన్న టౌనులోనే యీపరిస్థితి ఉన్నప్పుడు మిగతా గ్రామాలలోఉన్న థియేటర్ల విషయం చెప్పనవసరం లేదు. కాని దేశీయులుగా స్వాతంత్ర్యోపాసకులుగా పైగీతాలాపనద్వారా జాతీయ చాటాపరణాన్ని పోషించడం మన ధర్మం.

అందుకు అన్ని థియేటర్ల వారు తమ ధర్మాన్ని నిర్వహించవలసిన బాధ్యత ఉంది. జాతీయ గీతాలాపన విషయములో ప్రభుత్వ అధికార్లు, సినిమా యజమానులను హెచ్చరించి తగుచర్యలు గైకొనాలి.

రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభలు

హైదరాబాదు, జూన్ 8

రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తృతీయ మహాసభలు యీనెల 9, 10, 11 తేదీలలో యిక్కడ సరోజినీదేవి హాలులో శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ అధ్యక్షతన జరుగుతాయి. మహాసభలు 9 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతాయి.

ఇండియాకు అమెరికా నుండి 150 వేలటన్నుల బియ్యం సరఫరా

న్యూఢిల్లీ, జూన్ 8

భారత దేశపు సత్వరావసరాలను తీర్చడానికి గాను అమెరికా దాదాపు 150 వేల టన్నుల బియ్యం సమకూర్చనున్నదని నేడిక్కడ అధికారికంగా ప్రకటితమైనది.

భారత ఆహార వ్యవసాయసాధన మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అమెరికా వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీఫ్రీమన్ ఒక సంయుక్త ప్రకటన పై సంతకాలు చేశారు. బియ్యం "త్వరలో" నౌకలపైన రవాణా కాగలదని ఆ ప్రకటన తెలుపుతున్నది.

ఆ ప్రకటన న్యూఢిల్లీలో విడుదలైనది. పి.ల్-480 ఒప్పందం ఈ బియ్యం రవాణా చేయబడుతుంది. ఈ ఒప్పందాన్ని పొడగించామా వద్దని కూడా పేర్కొనబడింది.

పి.ల్ 480 క్రింద భవిష్యత్తులో ఇండియాకు కావలసిన అవసరాలను కూలంకషంగా ఈ సంవత్సరకాలంలో చర్చించడానికి కూడా పాటిల్, ఫ్రీమన్ అంగీకరించారు. 1964 జులైలో ఈ ఒప్పందపు కాలం పూర్తి అవుతుంది.

భారత దేశ వ్యవసాయోత్పత్తిని ఉధృత పరచడంలో వ్యవసాయ సరుకుల ధరలను స్థిరీకరించడంలో అమెరికా చేస్తున్న ఈ సహాయం అమూల్యమైన విలువగలదని పాటిల్ పేర్కొన్నట్లు ఈ ప్రకటన తెలుపుతున్నది.

ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి దృష్ట్యా వచ్చే ఐదుసంవత్సరాలలో అమెరికా నుండి ఎట్టి ఆహార సహాయాన్ని ఇండియా కోరదని ఆయన పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలలో దాదాపు పదిమిలియన్ టన్నుల మేరకు చిన్న సైజు పి. ఎల్ 480 ఒప్పందం ఇండియా కుదుర్చుకోవలసి వస్తుందని కూడా పాటిల్ అన్నారు.

అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీతో డీన్‌రస్క్‌తో ఇతర ఉన్నతాధికారులతో పాటిల్ భారతదేశంలోని ఆహార పరిస్థితిపై చర్చించారు.

అమెరికా సహాయక కార్యక్రమానికి సంబంధించి దేశంలో నెలకొన్న వ్యవసాయ ఆహార పరిస్థితి పై భారత ప్రభుత్వ అభిప్రాయాలను వారికి పాటిల్ నివేదించారు.

వచ్చే నాలుగేళ్ళ కాలంలో దాదాపు రెండు మిలియన్ టన్నుల బియ్యాన్ని నిల్వచేసుకోవాలన్నది. తన ఉద్దేశ్యమనీ ఎందుకంటే ఇండియాలో బియ్యం ప్రధాన ఆహారమనీ ఆయన చెప్పినట్లు తెలుస్తున్నది.

చైనా పార్లమెంటు సమావేశం వాయిదా

పెకింగ్, జూన్ 8

చైనాప్రజల జాతీయ కాంగ్రెసు (పార్లమెంటు) 1963 వ సంవత్సరపు సమావేశం వాయిదా పడినట్లు అధికారికంగా తెలియవచ్చింది. యీ సంవత్సరపు చివరి మూడుమాసాల్లో ఎప్పుడో ఒకప్పుడు జరుగగలదని భావిస్తున్నారు.

ఇంతకుపూర్వం ప్రకటించిన ప్రకారము ఈనెలాఖరులోగా పార్లమెంటు సమావేశం కావలసిఉండింది. పార్లమెంటు సమావేశం తప్పకుండా వాయిదా పడుతుందని దౌత్యవర్గాలు ఊహాగానం చేశాయి. ఈ వాయిదాకుగల కారణమేమిటో వెల్లడించలేదు.

ధన్వాడాలో 500 మంది మహిళలు గ్రామీణ వాలంటీర్ దళంలో చేరిక

మహబూబ్‌నగర్, జూన్ 8

ధన్వాడా మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి సుమిత్రాదేవి మరో 500 మంది స్త్రీలు గ్రామీణ వాలంటీర్ దళంలో, ధన్వాడా లేబర్ బ్యాంకులో చేరినారు. శ్రీమతి సుమిత్రాదేవి ధన్వాడా పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ నర్సిరెడ్డి సతీమణి మహిళలకోసం ఆమె ఒక కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ నెలలో దానిని అమలు పరుస్తారు.

ఉప్పల్‌లో చర్మకారుల సభ

హైదరాబాదు, జూన్ 8

హైదరాబాదు చర్మకార్ సంఘ ఆధ్వర్యాన యీ నెల 6న ఉప్పల్‌లో జరిగిన చర్మకారుల సభకు రాష్ట్ర చర్మ పరిశ్రమ సలహా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వి. రామారావు ఎం. ఎల్- ఏ అధ్యక్షత వహించారు. హైదరాబాదు చర్మకార్ సంఘ అధ్యక్షులు శ్రీ ఎన్. ఎల్లయ్య సభికులకు స్వాగతం చెప్పి చర్మ పరిశ్రమను ప్రోత్సహించుటకై ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. సలహా సంఘ సభ్యులు శ్రీ సి. బి. ఆండ్రూస్ ప్రసంగించిన మీదట శ్రీ లక్ష్మయ్య వందన సమర్పణ చేశారు.

అంధుల సంక్షేమానికి ఆసియాదేశాల పంచవర్ష ప్రణాళిక

న్యూఢిల్లీ, జూన్ 8

కేంద్ర విద్యామంత్రిత్వశాఖలో సంయుక్త విద్యా సలహాదారు, వికలాంగుల విద్యా జాతీయ సలహాసమితి అధ్యక్షులు అయిన శ్రీ ఆర్. కె. కపూర్ అంధులకొరకు రూపొందించబడిన ఆసియాదేశాల పంచవర్ష ప్రణాళిక కోలాలంపూరులో ప్రారంభించబడడంతో ఆసియాలో వికలాంగ కాలల విద్యారంగములో అంధజన సంక్షేమ వ్యవహారాల ద్వితీయఆసియా దేశాల మహాసభ ఒక ఉత్తమలక్ష్యాన్ని సాధించినట్లయిందని అన్నారు.

ఆయన భారతజాతీయ ప్రతినిధిగా మలయాలో జరిగిన ఈ సభకు హాజరయ్యారు.

అంధులైన వయోజనులకు వ్యవసాయ పనులలో శిక్షణయిచ్చి అటు తర్వాత గ్రామాలలో ఉపాధికల్పించే నిమిత్తము గుజరాత్ రాష్ట్రములోని పూనీలో జరిగిన ప్రయోగాత్మక కృషిని ఈ సభవారు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వచ్చే అయిదుసంవత్సరాలలో అతర్జాతీయ సహకారంతో బాగా అభివృద్ధి పరచాలని ఉద్దేశిస్తున్నారు.

అల్లాదుర్గంలో చక్కెర కొరత

(మా. వి.)

ఉరిగిపేట, జూన్ 8

అల్లాదుర్గం గ్రామంలో ప్రతికుటుంబానికి ఒకకిలో పంచదార యివ్వటము వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచదార కొరత వల్ల ఇబ్బందిపడుతు ఉగా "గీరుచుట్టు పై రోకలిపోటున్నట్టు" ఏరువాకపున్నమవచ్చి చాలా యిబ్బంది కలిగింది. కావున తగినంత చక్కెర సరఫరా చేయవలసిందిగా ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

నెలాఖరుకు కెనెడీ లండన్ ప్రయాణం

వాషింగ్టన్, జూన్ 8

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో చర్చలకై అమెరికా అధ్యక్షుడు కెనెడీ లండన్‌కు జూన్ 29 న వెళ్లనున్నట్లు ఆయన జూన్ 30 న తిరిగి వైటుదేరనున్నట్లు నిన్న ప్రకటించబడింది.

అల్లాదుర్గంలో దళపతుల శిక్షణ శిబిరం

(మా. వి) ఉరిగిపేట, జూన్ 8

అందోలు తాలూకా అల్లాదుర్గం పంచాయతీ సమితి ఆధ్వర్యాన ఏప్రిల్ 24 నుండి 30 వరకు పెద్కొమ్మాలు గ్రామములో దళపతుల శిక్షణశిబిరము జరిగినది. ఈ శిబిరానికి పంచాయతీ కమిటీ అధ్యక్షులు, తదితరులు హాజరైనారు. సమితి అధ్యక్షులు శ్రీ మొర్తాటిహాను మయ్య ప్రారంభోత్సవం చేశారు.

తక్కువ ఖరీదులో "సిరింజిలు"

లండన్, జూన్ 8

ఇంజెక్షన్‌లు ఇవ్వడానికి మామూలుగా ఉపయోగించే "సిరింజిలు"కంటే ప్లాస్టిక్ సిరింజిలు వాడకం వల్ల ఖర్చు చాలా కలసి వస్తుంది. ఇట్టి సిరింజిలను ఒకసారి ఉపయోగించి అవతల పారవేయవచ్చు.

వీటి ఖరీదు చాలా తక్కువ. మామూలు సిరింజిని (ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత) శుభ్రం చేయడంలో పొరపాటు జరిగితే ఒక రోగి జబ్బు మరొకరికి సంక్రమించే ప్రమాదం ఉంటుంది.

గాజు సిరింజిలను ఉపయోగించి ఇంజెక్షన్ ఇచ్చి, ఆ తర్వాత సూదిని, సిరింజిని శుభ్రం చేసే పద్ధతిలోకంటే ప్లాస్టిక్ సిరింజిలను ఉపయోగించే పద్ధతిలో ఖర్చు తక్కువ అని పరిశీలనలో తెలిసినది.

బ్రిటన్‌లో ఆస్పత్రులలోమాత్రమే సాలుకు 30,00,00,000 ఇంజెక్షన్‌లు ఇస్తున్నారు. ఒక్కొక్క ఇంజెక్షన్‌కు 8 పెన్నీలు ఖర్చౌతున్నది. ప్లాస్టిక్ సిరింజిలను ఉపయోగించితే యీఖర్చు ఒక్కొక్క ఇంజెక్షన్‌కు ఒక్కొక్క పెన్నీ అవుతుంది.

రాష్ట్రంలో రేగిన పుకార్లపై ముఖ్యమంత్రి ఖండన

హైదరాబాదు, జూన్ 8

రాష్ట్ర ప్రజలు తమకు సంక్రమింపచేసిన గౌరవాధికారాలను మించిన ఉన్నతిపై ప్రయత్నించమని ప్రజల అభీష్టాను సారం రాష్ట్రమునకే సేవ చేయుటకు సర్వదా ప్రయత్నిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీ నెల ఆంధ్రప్రదేశ్ మాస పత్రికలో వ్రాసిన లేఖలో స్పష్టంచేశారు, తమ భవిష్యత్తును గురించి యిటీవల బయలుదేరిన వదంతులు, ఊహాగానాలు కేవలం నిరాధారమైనవిగా పేర్కొంటూ వాటిని ఖండించారు.

ముఖ్య మంత్రి యింకా తమ లేఖలో రాష్ట్రంలో బయలుదేరిన వదంతులను ఊహాగానాలను గురించి ప్రస్తావించి గత అసెంబ్లీ సమావేశాలోనే తామిక్కడే ముఖ్యమంత్రిగారు వుండతలచినట్లు చెప్పామని యీ సందర్భంలో యింకా ప్రకటనలు చేయటము అవసరమని భావించుటలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

అయినప్పటికి కొందరుస్వార్థపరులు రాష్ట్ర అభివృద్ధి నినప్టపరచుటకై రాజకీయ ఊహాగానాలు సాగిస్తున్నారని పిటిని ఖండించకుండా వుండేందుకు వీలులేనందున యిట్టి తేకున్నప్పటికీ దానిని ప్రస్తావి చవలసి వచ్చిందన్నారు. రాష్ట్ర అభ్యున్నతికై యెంతగానో కృషి జరుగవలసివున్న యీ సమయ లో తాము రాష్ట్రమును వదలివెళ్ళే ప్రశ్న లేదని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు.

పాపన్నపేటలో పట్టపగలే దొంతనాలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

తొగుపేట, జూన్ 8

అదోలు తాలూకా పాపన్నపేట గ్రామములో పట్టపగలు గూడా దొంగతనాలు జరుగుచున్నవి.

గతనెలలో కైలాసరాంకిష్టయ్య యింటినుండి పట్టపగలు రు.150 విలువగల వాడుక వస్తువుల మూట అపహరించారు. పాపన్నపేట పోలీసు పంచనామచేసి నిందితులను అనుమానించిన వారిని పట్టుకోవడం లేదనీ తెలుస్తున్నది. పోలీసువారి అశ్రద్ధనే కారణమని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

ఈ అశ్రద్ధ కారణముగానే మరో రెండు దొంగతనాలు జరిగాయి. గత నెల 29వ తేదీ రాత్రి (కుసంగి) గ్రామానికి చెందిన మెదకురోడ్డుకు లగ్నానికి వెళ్ళి పాపన్నపేటకు రాగానే రాత్రి అయింది. రోడ్డుప్రక్కనున్న ఉన్నత పాఠశాలలో పథోపరులు, బంధువులు నిద్రించినారు. వధువు తెల్లటిరె, తదితర బట్టలు, నియ్యం, కుడుకలతోడున్న ఒకమూటను, దాదాపుగా పందలవిలువగలది ఒక తొంగలించినట్లు తెలుస్తున్నది. నే 30వ తేదీన ఈపాపన్నపేట గ్రామానికి చెందిన ఒక వ్యాపారి మల్లంపేట నరుసరెడ్డిపల్లి అప్పు తీసుకొని పాపన్నపేటకురాగా బస్సువెళ్ళిపోయినందున సమీపంలోని పోట్లల్లో పడుకున్నాడు. వారిజేబులోనుండి 50 రూపాయలు అపహరించుకపోయినారు. పోలీసుల అశ్రద్ధవల్లనే ఇలా అనేక దొంగతనాలు జరుగుచున్నవని ప్రజలు భావిస్తున్నారు.

హైదరాబాదు హిందీప్రచారసభ: 'హిందీశిక్షక్' పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 8

హైదరాబాదు హిందీ ప్రచారసభ ఆధ్వర్యాన గతనెలలో నిర్వహించబడ్డ హిందీ శిక్షక్ పరీక్షాఫలితాలు యీ దిగువ యివ్వబడినవి.

ఎ. థియరీ, ప్రాక్టికల్స్‌లో ఉత్తీర్ణులైనవారు 32 వ సంఖ్యగల అభ్యర్థి మాత్రమే. థియరీలో ద్వితీయశ్రేణిలోను, ప్రాక్టికల్‌లో ప్రథమశ్రేణిలోను ఈ అభ్యర్థి ఉత్తీర్ణుడైనాడు.

బి. థియరీలో మాత్రం ద్వితీయ తృతీయ శ్రేణులలో ఈ దిగువసంఖ్యగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ద్వితీయశ్రేణి- 17 20 29 30 37.

తృతీయశ్రేణి- 1 2 8 12 19 24 25 27 28 29 31 33 34 36.

సి. ప్రాక్టికల్స్‌లో కృతార్థులై పరీక్షలను పూర్తిచేసినవారు 21 వ సంఖ్యగల అభ్యర్థిమాత్రమే, ఇతడు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనాడు.

డబ్బు కొరత వల్ల ప్రాథమిక విద్యకు విఘాతం కలుగదు

కేంద్ర విద్యా మంత్రి శ్రీమాలి హామీ

న్యూఢిల్లీ, జూన్ 8

అత్యవసర పరిస్థితివల్ల ఏర్పడ్డ ఆర్థిక వనరుల కొరత ఫలితంగా త్రైవార్షిక ప్రణాళికలో ప్రాథమిక విద్య అభివృద్ధికి విఘాతం కలుగనీయరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రాథమిక విద్యా ప్రమాణాన్ని పెంచడానికిగాను ప్రతిరాష్ట్రంలోనూ ఒకవిద్యాసంస్థనుస్థాపించడానికికూడా కేంద్ర విద్యామంత్రిత్వశాఖ నిర్ణయించింది.

ఇక్కడొక పత్రికా విలేఖరుల గోష్ఠిలో కేంద్రవిద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి పై ప్రకటనలు చేశారు.

తృతీయ ప్రణాళికాంతాని కల్లా 6 నుండి 11 ఏళ్ళవరకు గల బాలలలో కనీసం 80 శాతం చాలకయినా ఉచితంగా నిర్బంధ ప్రాథమిక విద్య గరపవలసి ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రణాళిక మొదటి రెండేళ్ళల్లో ప్రాథమిక విద్యారంగంలో బాగా అభివృద్ధి జరిగిందనీ, పెక్కు రాష్ట్రాలు తమ లక్ష్యాలను అధిగమించాయని ఆయన అన్నారు. అత్యవసరపరిస్థితి ఫలితంగా ప్రణాళికలో విద్యాశాఖకు కేటాయించిన మొత్తాన్ని 450 కోట్ల రూపాయల నుండి 400 కోట్ల రూపాయలకు తగ్గించబడినదనీ, ప్రాథమిక విద్యారంగంలో జరిగిన సత్వరాభివృద్ధిని కుంటుపడనీయరాదని ఆయన అన్నారు.

ప్రాథమిక విద్యను విస్తృతి చేయడంలో ముందంజ వేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేశామని శ్రీ మాలి అన్నారు.

ఈపదు పన్నుల హెచ్చింపు చర్యల ఫలితంగా కేంద్రం సుమారు 64 కోట్ల రూపాయలు సమకూర్చనున్నదనీ ఆ రాష్ట్రాలకు తెలియజేసినట్లు శ్రీ మాలి చెప్పారు.

కామన్‌వెల్త్ దేశాలలో పరిశ్రమల అభివృద్ధికి ఇతోధిక సహాయం

లండన్, జూన్ 8

ఇండియాతో సహా కామన్‌వెల్తులోని 14 దేశాలలో 48 అభివృద్ధి కార్యక్రమాలకు పౌ2,50,00,000లు కామన్‌వెల్తుడెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చినది. 1953 లో ఏర్పడినది ఈ సంస్థ ఇంకో 10 కార్యక్రమాలకు పౌ 35,00,000 లు ఇస్తానని మాట ఇచ్చినది. పౌ 20,00,000 లు పెట్టుబడి అవసరమయ్యే పథకాలను గురించి సంప్రతింపులు జరుగుతున్నవి. ఈ 17 పథకాలూ కామన్‌వెల్తుదేశాలలోనివే

భారతదేశంలో అల్యూమినమ్ ఎరువులూ, విద్యుత్ తీగెలూ, విద్యుత్ మీటర్లూ, పారిశ్రామిక వాయువులూ కాగితం, ప్లాస్టిక్, ఉక్కు పరిశ్రమల వంటి వాటికి పెట్టుబడి ఇచ్చినది యీ సంస్థ.

హాటాలుండే పద్ధతిలో స్థానికఅభ్యున్నతి మండలులకు ఇచ్చిన పెట్టుబడి కాక ఇంకో 32 పథకాలకు కూడా పెట్టుబడి ఇచ్చినది ఈ సంస్థ. కామన్‌వెల్తు దేశాలన్నింటికీ తన సహాయము అందేట్టు యత్నించుతున్నదని ఈసంస్థ 1963 మార్చి 31 తో అంత్యమయిన వార్షిక నివేదికలో ఉన్నది.

భారత రాష్ట్రపతికి డాక్టర్ ఆఫ్ లాస్

డిస్వెర్ యూనివర్సిటీ

బహూకరణ

డిస్వెర్, కలర్డో, జూన్ 8

నిన్న డిస్వెర్ యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవములో భారత రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్‌కు "డాక్టర్ ఆఫ్ లాస్" గౌరవ పట్టం బహూకరించబడినది. ఈకార్యక్రమానికి ముందు ఆయన ప్రసంగిస్తూ ప్రస్తుత ప్రపంచ పరిస్థితిని గురించి ప్రస్తావించి మానవజాతి యెక్కడైతే అధఃపతనమవుతుందో అక్కడే ప్రళయం ముంచెత్తుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. మానవ చరిత్రలో ఒక ఉన్నతస్థానాన్ని పొందగలిగామ యిక్కడ ప్రాథమిక విభేదాలన్నీ మానవజాతికి లోబడి వుండవలసిందేనన్నారు.

మనముచేసే కృషి వర్గాల కొరకు విభాగాలకొరకు కాదని అది మానవజాతి కంతటికన్నది మనము గుర్తించాలని విశ్వ విద్యాలయ విద్యార్థులకు భారత రాష్ట్రపతి చెప్పారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసిన మీదట మనము ద్వేషము, అసూయ, అనుమానము, అధికారము కొరకు పెనుగులాట మొదలైన వాటితో మూడియున్న యుగంలోకి ప్రవేశించామన్న అభిప్రాయాన్ని వెల్లడిస్తూ యీ పరిస్థితులలో లోకంలోకి అడుగుపెట్టబోతున్న మీరు ప్రపంచమును గడకు తోడ్పడాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారాయన.

లేఖావళి

పనపర్తి బి. డి. ఓ. ఆఫీసు నిర్లక్ష్య వైఖరి

ఆర్యా!

వనపర్తి సమితిలోని పాఠశాలల యొక్క 1962—63కు సంబంధించిన సాదరు బిల్లులన్నియు యింతవరకు కూడ మంజూరుకాలేదని తెలియుచున్నది. ప్రభుత్వము ప్రతి పాఠశాలకును స్టాపునుబట్టి ఆయాపాఠశాలలకు సాదరు స్టేపనరీ నిమిత్తమై కొంత డబ్బును కేటాయించినది. ఉదాహరణకు ఏకోపాధ్యాయ పాఠశాలకు ప్రభుత్వము సంవత్సరమునకు రు. 20-00 సాదరు యిచ్చును. దాని ప్రకారముగ ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు 1962—63కు సంబంధించిన సాదరు ఖర్చుచేసిబిల్లును బి.డి.ఓ ఆఫీసునకు మంజూరుకొరకు పంపుకున్నారు. అట్టి బిల్లు యింత వరకు గూడ మంజూరు కాలేదు. తత్కారణము కూడా తెలుపలేదు.

ఈ సంవత్సరము వనపర్తి సమితి కార్యాలయము పాఠశాలల సాదరు విషయమై క్రొత్త పంథాను అవలంభించినది. సాదరునకు సంబంధించిన వస్తువులు స్వయముగ బి.డి.ఓ ఆఫీసు ఆయా పాఠశాలలకు సప్లయి చేయడము మొదలు పెట్టినది. దాని ప్రకారముగ ప్రతి ఏకోపాధ్యాయ పాఠశాలకు ఒక దస్తా కాగితములు, ఒక చాకుపీసుడబ్బా ఒక పెన్సిల్ మాత్రము సప్లయి చేయుచున్నది. అట్టి సాదరు పాఠశాలకు ఏ మాత్రము గూడ సరిపోదని ఉపాధ్యాయులెంతమనిని చేసినను బలాత్కారముగ పై ఆఫీసు అంటగట్టుచున్నది.

పైన పేర్కొనిన వస్తువులయొక్క ఖరీదు సుమారు రూ. 1.50 యగును. ఏకోపాధ్యాయ పాఠశాలకు మంజూరు చేయవలసిన రూ 20.00కిగాను పై వస్తువులు మాత్రము యిచ్చినచో మిగతా డబ్బు ఎవరివ్వాలి? ఈ వింత ధోరణిని గురించి ఉపాధ్యాయులు ఎవరితో చెప్పుకోవాలి? ఆర్థిక దుస్థితినుండి సతమత మౌతున్న ఉపాధ్యాయుడిట్టి తరుణములో తన స్వంత జేబునుండి పాఠశాలల సాదరు కొరకు అడ్వాన్సుగా ఖర్చుచేసి, తిరిగి ఆ డబ్బును పొందలేకపోవుట ప్రభుత్వ నిబంధనకు విరుద్ధము. ఈ విషయమును గురించి సమితి ఆఫీసునకు ఉపాధ్యాయులు ఎన్నిమారులు మొరపెట్టుకొనినను పలుకరించువారు లేరు. కనుక వనపర్తి బి.డి.ఓ ఆఫీసు యొక్క యిట్టి నిర్లక్ష్య వైఖరిని గురించి ప్రభుత్వము సానుభూతితో పరిశీలించాలనీ, పాఠశాలల కొరకు కేటాయించిన సాదరు డబ్బును [1962-63] యిప్పించునట్లుగా తగు చర్య వెంటనే గైకొని ఉపాధ్యాయ బృందమునకు, పాఠశాలకు మేలు చేకూర్చాలని కోరుచున్నాము. ఇట్లు

టి. కిషన్ సింగ్

జానంపేట మహబూబ్‌నగర్

దుబ్బాక రోడ్డునిర్మాణం సత్వరమే జరుగాలి

ఆర్యా,

మెదక్‌కు సిద్దిపేటకు మధ్యలో నున్న అప్పిపురం స్టేజినుండి ద

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం

ఆదివారము 9 - 6 - 1963 హైదరాబాదు

వాఙ్మయంలో చరిత్ర సామగ్రి

శ్రీ ఆదిరాజు వీరభద్రరావు

ఆంధ్ర వాఙ్మయంలో చరిత్ర సామగ్రి చాలాఉన్నది. ఈ వాఙ్మయమంతా కావ్యాలూ, శతకాలూ, జానపద గేయాలూ, కైఫియ్యతులు, చాటు పద్యాలు, యక్షగానాలు మొదలగు వాని రూపంలో ఉన్నది. పద్దెనిమిదవ శతాబ్దం మొదలుకొని వెనుకకు నోయి, ఒక్కొక్క శతాబ్దం తీసుకొని కొన్ని విషయాలు స్థాలీలాకా న్యాయంగా వివరిస్తాను.

18వ శతాబ్దం

పద్దెనిమిదవశతాబ్దంలో-"నిజామల్లీఖాను శలవు ప్రకారం హిస్సామియ్యాఅనే సరదారుడు వొచ్చి వెల్లటూరు కోటకు ముట్టడివేసి సాధించి తాడిప్రతి తాలూకాకు వచ్చి కొత్తకోట ముట్టడివేసి సాధించి గ్రామములోను దిగి తమాము పాడుచేసి నెల దినములు పోట్లాడి కోట సాధించిరి."-అని తాడి కైఫియ్యతులో నున్నది. ఇతడు పాలెగాండ్లను వెళ్ళగొట్టి, గ్రామములను దోచుకొని, ఇండ్లు పడగొట్టు....నానా భీభత్సము చేసినాడట. "ఇతడు మూడు సంవత్సరాలు అయిదు తాలూకాలు అమలుచేసిన తర్వాత యీ తాలూకాలు గుత్తి యిలా కావిడిచి గోలకొండ తాలూకు ఆయెను"-అని ఆకైఫియ్యతులో నున్నది. ఈసేనాని పేరటనే హైదరాబాదులో సుల్తానుబజారు దగ్గర నున్న యిస్సామియ్యా బజారు కట్టబడినట్లు తోస్తున్నది.

భల్లా పేరయకవి భద్రగిరి శతకములో-

"ఈతడా ధంసాను- ఎదిరి పోరగ లేక
పారిపోయిన రామ-పార్థివుండు"
"మిము తొల్లి పూజించి-మీ వరంబులు కొన్న
ధంసాను గొల్వ మీ-తాత తరమె"
"తగనాల్గు చేతులు-ధంసాకు కలిగిన
నికనింత రాజ్యంబు-నేలుకొనును"

అని వ్యాజస్తుతి చేయుచు శ్రీరాముని నిష్ఠురోక్తులాడినాడు. ఈధంసా రెండవ నిజామగు నిజామలీఖానుసామంతుడు, లేబ్పుగొండ అను జఫర్‌గడ్ దుర్గాధిపతి. ఈతని దండయాత్రలకు జడిసి శ్రీరామాదుల విగ్రహాలను భద్రాచలమునుండి తరలించి పోలవరంలో అయిదేండ్లు దాచినారట!

17వ శతాబ్దం

పదునేడవ శతాబ్దంలో "అంతారామమయం" అని తెలిపిన రామదాసు (కంచెర్ల గోపన్న) చరిత్ర మీకందరకు తెలిసినదే. తానాషా ప్రభువు, అక్కన్న మాదన్న మంత్రులు, కంచెర్ల గోపన్న, చారిత్రక విషయాలు, ధార్మిక విషయాలు తెలివిడి చేయుచున్నవి.

16 వ శతాబ్దం

పదునారవ శతాబ్దం హిందూ, మహమ్మదీయ రాజుల పరస్పర యుద్ధాలు, రక్తపాతం, ప్రబలంగా ఉన్న కాలము. గోలకొండ సుల్తానులలో మొదటి వాడగు కులీ కుతుబుషా కృష్ణదేవ రాయలను పానుగంటి నొద్దను, కొండవీటి యొద్దను ఓడించినట్లు మహమ్మదీయ చరిత్రకారులు వ్రాసినారు. ఇది శుద్ధ అబద్ధము.

"దమిది మల్లాఖాను-దక్షిణంబున గొట్టి
హరియించె పానుగ-ల్లాది గిరుల"
కుతుబుషాహిని ఝామ్పాలు-గుణ విశాలు"

అనే తపతీ సంవరణో పాఖ్యానములోని వాక్యమునుబట్టి కుతుబుషా ఓడించినది "దమిడి మల్లాఖాను" అను తురక వాడినని తేలుచున్నది. తపతీ సంవరణో పాఖ్యానమును రచించినది అద్దంకి గంగాధరకవి. ఈగంగాధరకవి కుతుబుషాహ ఆస్థానకవి. కావున కవి వాక్యమును సందేహించుటకు అవకాశములేదు.

ఇక కొండవీటి యుద్ధములో కృష్ణరాయలే లేడు. పింగళి సూరన వ్రాసిన కళాపూర్ణోదయములో-

"వదలక యుత్కవేంద్రుని సవాయి బరీదు నడంచు దుర్జయం
గుదుపనములుక్క దల్లడిల
గొట్టె మహాద్భుత సంగరంబులో
నెదిరిచి కొండవీటి కడ
నెవ్వరుసాటి విచిత్ర శౌర్యసం
పద పస నారసింహ ప్రభు
పట్టికి నారనృపాల మౌళికిన్"

అనియున్న పద్యమును బట్టి విజయనగర సేనాని ఆర్వీటు నారప రాజు మహాద్భుత సంగరంబులో కుతుబుషాహినే తల్లడిల్ల గొట్టినాడు. మహమ్మదీయులు వ్రాసిన దబ్బర వ్రాతలను వమ్ము చేసి మన ఆంధ్ర కావ్యములు పుణ్యము గట్టుకొన్నవి.

రామరాజ భూషణుడురచించిన వసుచరిత్ర లోని-

"విశ్వామిత్రుని గొల్చి రాముడతడు
ర్విం జెందె కల్యాణమున్
శశ్వత్కీర్తులు రాములా యిరువురున్
సాధించు కల్యాణలా
భైశ్వర్యంబులు ధర్మ నిర్మల ధన ధ
ర్మాలంబన వ్యక్తమున్."

అనుపద్యమును బట్టి విజయనగర చక్రవర్తి రామరాయలు కల్యాణి పట్టణమును జయించినట్లు తెలియుచున్నది. నిజాంషాహిని ఓడించి రామరాయలు పొందిన ఈకల్యాణి విజయ విషయమును రామాయణ కథతో పోల్చి చక్కగ శ్లేష సాధించి చెప్పినాడు రామరాజ భూషణకవి.

అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్రలోని-

"ఉదయాచ వేంద్రంబు- మొదల నెవ్వని కుమారతకు గ్రౌంచాచల-రాజమయ్యె
నావాడ పతి శరంధర సింధురాధ్యక్షు
లరిగాపు లెవ్వాని-ఖరతరాసి
"కాపంచ గౌడధా- త్రీపదం బెవ్వాని
కసితారుగానేగు- నట్టిబయలు",

అను పద్యభాగములలో కృష్ణరాయల విజయములు పేర్కొనబడినవి, రాయలవారుఉదయగిరిని, గజపతిని, గుజరాతు నవాబగు సికందరును, పంచగౌడ దేశమును జయించెనని పద్యభావము.

ఓరుగంటిని పాలించు చుండిన మహమ్మదీయులను తరిమివేసి, కాకతీయ సింహాసన మాక్రమించి ఓరుగంటు రాజ్యమేలిన ఆంధ్రవీరుడు సితాపతి అనువాడు. ఇతనికి షితాబుఖాను అను బిరుదు ఉండెను. ఈ వీరుని గూర్చి చరికొండ ధర్మన్న వ్రాసిన "చిత్రభారతము" అను కావ్యము ఎక్కువగా తెలుపుచున్నది. ఈ షితాబుఖాను-"కంథుల కెనగ పాకాల చెర్వాదిగా జెరువులు నిలుపు సగరుని కరణి" అని వర్ణింపబడినాడు. ఇతడు మధ్యమ మండలాధీశ్వరుడట! ఇతనికి ప్రతిగండ భైరవ యిరుపత్తు గండగోవాళ, గండర గండ భేరుండ, మండలీక మృగ బేంటెకార-అను బిరుదులున్నట్లు చిత్రభారతము తెలుపుచున్నది.

ఈ షితాబుఖాను కృష్ణదేవరాయల వారితోను యుద్ధము చేసినాడు. 'రాయవాచకము' అను గ్రంథములో ఈ యుద్ధ విషయము వర్ణింపబడియున్నది-

'రాయలవారు .... కదిలిసోగా గజపతివారి కనుమల నడుమయ్యే చితాబుఖానుడనే వాడు అరవై వేలశింగాణి రౌతులతోడట్టు కనుమ మార్గమునసాయ్యే రౌతు రాణువ మీద చిత్తవాన గురిసినరీతిఅమ్ముల గురియించగా-అమ్ముల నుండి తప్పించుకొనువారున్ను,ఆయమ్ములకు ఎదురై నిలిచిన వారున్ను, ముందు వెనుక తెలియక నిలిచిన వారున్ను, ఆడాడ దిగ్భ్రమపడి వున్న వారున్ను, ఈరీతిని వుండగా చితాబుఖానునుకి యెదురుతేదు గనక జగడంశేయగా....".

అని రాయవాచకములోనున్నది. ఈ విషయాన్ని కుమారధూర్జటిప్రణీతమయిన కృష్ణరాయ విజయమను ప్రబంధము నందును గలదు-

"ఆ వీరనృసింహధరిత్రీ వరనందనుడు రణదతిస్ఫుటభేరి
రావములు చెలగ నడచెన్
దేవతలు నులింప గజపతిన్
గెలుచుటకై.
'చనుదోజితాపుఖానుం
డనువాడు ధరాధరాంత రాంతర సీమన్
గనుమలలో నరువదిలేక
ఘనశార్జధరుల్ చెలంగ గలహా
మొనర్పన్
'నాలుగుదిక్కులంగలిసి
నట్టడవిం జరియించు నచ్చమూ
పాళిగలంగ బల్లెముల
బాణములన్ మెరుగేటెగుంపులన్
రాలదు పాకులంబలు ఫి
రంగుల భంగమునొందజేసిగ
గ్గోలు పడం గడంగియెల
గోలుబలంబు చలంబెలర్పగన్
ముంగల నెసంగ రంగ
త్తుంగ తురంగేంద్ర ఖురవిఘాత
రజంబుల్
నింగి జెలంగ గళింగధ
రాంగణమున నిల్చెరాయలద్భుత
మతియై
"చితాపుఖానుండగడింది
చిచ్చు నార్పనేర్చి....".

రాయలవారు యుద్ధ ప్రస్థానము సాగించినారని కృష్ణరాయ విజయము చాటుచున్నది.

శ్రీ కృష్ణదేవరాయల వారు క్రీ.శ. 1509లో పట్టాభిషిక్తులయినారు. అప్పుడు దర్బారులోనిరాజులను బేర్కొనుచు-

చక్కెరవిలుకాని-చక్కదనము గల్గి
చొక్కమౌనార్వీట - బుక్కరాజు
సౌకల్యముగకీర్తి-సర్వదిక్తటులందు
ప్రాకటస్థితిమించు-నౌకువారు
కంటక రాజన్య-గర్వంబు లడగించి
వీలచేమింభునం-ద్యాలవారు
ధాటినిరాఘాట-ఘోటీహత విరోధి
కోటలై వెలయు వె-ల్గొటివారు
చండతర శౌర్యులగు పెమ్మ-సానివారు
బూదహాళివారు మొదలయిన-భూమిపతులు
గొలువ పట్టాభిషిక్తుడై-చెలువు మీర
రమ్యగుణపాళి శ్రీ కృష్ణ-రాయ మౌళి.

అని 'కృష్ణరాయ విజయము' అను కావ్యము వర్ణించినది,

15వ శతాబ్దం

పదునైదవ శతాబ్దములో శ్రీనాథుడు రచించిన కాశీఖండము నందలి-

'ప్రాకట విక్రయస్ఫురణ రాజమహేంద్రము రాజధానిగా
నేకసితాత పత్రముగ నేలెను వీరనృపాలుడుత్తమ
ల్లోకుడు లేమశౌరియను జుండుసమున్నత వైభభాఢ్యుడై
చీకటియుంగళింగయును బిల్కిసముద్రము సింహశైలమన్'.

అను పద్యము రాజమహేంద్ర పరపు వీరభద్రారెడ్డి రాజ్య విస్తీర్ణము తెలుపుచున్నది. ఇతడు కళింగమును జయించినాడు. ఉత్తరమున చిల్కా సముద్రము వీరభద్రారెడ్డి ఏలుబడిలోనే ఉండెను, వెన్నెలగంటి సూరన్న రచించిన విష్ణుపురాణోక్త ప్రకారం-

"కటకాధిపతియైన-గజపతి రాజుచే
బ్రతిలేని పల్లకి- పదవినొందె
మహిమచే గరాట-మండలాధిపుచేత
గడలేని రాజ్యభా-గములు గాంచె
ప్రౌఢ పౌరుషమున- రాజిల్లి మెరయగా
మఱక పజీర్ల కు-మ్మలిక జేసె
తెలుగాణ భూముల-గల మన్నె వారిచే
బలవంతమునను గ-ప్పములు కొనియె
....బాహు బలశాలి తమ్మయ బసవ విభుడు.

ఈ బసవ విభుడు ఉదయగిరి రాజ్యాధిపతి. కొండవీటి ప్రభువు తిక్కరాజు మహోన్నతముగ ప్రశంసింపబడినాడు. ఈ తిక్కరాజు నెల్లూరి మనుమసిద్ధి రాజు తండ్రి.

ఆంధ్ర వాఙ్మయములోని కృష్ణరాయ విజయము, పల్నాటి వీరచరిత్ర, సిద్ధేశ్వర చరిత్రము, సోమదేవ రాజీయము, రంగారాయ చరిత్ర మొదలగున పన్నియు కేవలము చరిత్ర కావ్యములే. రాజ్యములు, రాజధానులు, రాజులు, రాణులు, మంత్రులు, దానవీరులు, ధర్మవీరులు, యుద్ధ వీరులు మొదలగువారి ఉదంతములు కలవు, జంతురునాడు, పోలునాడు, సబ్బినాడు, వేంగినాడు, వెలనాడు, కమ్మనాడు, పాకనాడు మొదలగు నాడుల వివరములున్నవి. ఆంధ్ర వాఙ్మయమును తరచిన కొలది పెక్కు చరిత్రాంశములు బయటపడుచున్నవి.

కథానిక:

వాళ్లు ముగ్గురూ!..... ఆవిడొక్కతీ!.....

శ్రీ బెల్లంకొండ లక్ష్మణసూరి

[గత సంచిక తరువాయి]

యిహ డీన్‌తో పెట్టుకూచుంటే ఎన్నాళ్లకీ తెమిలేట్టు కన్పట్టంలేదని ఆలోచించి తెలుసుకున్నమీఫట "లక్ష్మి" [డబ్బు]కి కన్నుమీటిచూద్దాం వాలుగు రాళ్లు విసుర్తె వోరాయైనా తగలకపోతుందాఅనే ధోరణ్లో అనుకున్నారు శివకామయగారు. యింకేం వ్యుంది? లాటరీరూపేణా లక్ష్మి సుముఖంగా వున్నట్టే రెస్పాన్సొచ్చి ది. అంతటితో ఆగలేక తనకు లాటరీ వొచ్చినట్లు జనానికెక్కడ తెలీకపోతుందోనని అమమానంలాంటి భయమేసి తన నిడుగు డెలోంచి ఆనుదాన్ని పిండి నలుగురి చెవుల్లోనూ సీసాన్ని కరగిబెట్టిపోసినట్లు వొలకబోశాడు. "అదృష్టం కలిసిరేరావాలిగానీభయ్! దాన్నా పేదెవరు నిజంగా-నామట్టుకూ నా విషయంలో చూడు నేనుకాదు! అసలిల్లా జరుగుతుందని ఎవరిమటుకూ ఎవరు కలగన్నారు? కలిసొచ్చే రోజునీ నడిచొచ్చే కొడుకు పుడతాడన్న పెద్దవాళ్లు పిచ్చివాళ్లా?"అని ఆయన స్వాతిశయం, అహంభావం పుట్టిపడేట్లు ఎవరి నాకానో ఎదుకూ? నామటుకూ నాముందర ఎదరితోనో అనడం నేను చెవులారా విన్నానంటే నమ్మండి!—

వుండీవుండీ యీమధ్యనీ ప్రైజ్ బాండ్లు కొన్నాట్ట!-ఆయన నోటీసులోకి యిప్పుడే వచ్చాయల్లేవుంది. దాందుంపతెగ! నాకూ మా సీతారాంరావుకీ చెప్పుల్తు ప్పొదుల్తున్నాయి. యింకేం చెయ్యం? మా ప్రాణానికి యముడిలా తయారైన యీ ప్రచారపు వడగాలికి తట్టుకోలేక బేజారెత్తి బజారుముఖం చూట్టమే బొత్తిగా మానేశా "ఐదు సంవత్సరాల తర్వాత మనడబ్బు మనకొస్తుందోయి! ఈలోగా "ఏలక్కీస్టార్రూ" మనకు తగలకూడదూ "గీర"వుంటే?-" యిదీవరస! ఈయన ధనపిచ్చితో మాకుపిచ్చే ఎత్తేటుంది! ఆ తర్వాత మాటేటున్నా.

బోనీ-ప్రభుత్వం వో పని చేస్తే పాపంటుందేమో!—యీ ప్రైజ్ బాండ్ల ప్రచారానికి పత్రికల్లో ప్రకటన్లు మానేసి శ్రీ శివకామయ్యగారి లాంటి రత్నాల్ను ఏరి తెచ్చి సేల్సుమెన్‌గా నియమిస్తే....ప్రచారమూ అమ్మకమూ రెండూ వాళ్ళే! యేమంటారు? బోల్డంత లాభసాటి బేరం గదూ?! ప్రభుత్వం యింతకాలంనించీ శ్రీ శివకామయ్యగారి లాంటివాణ్ణీ వుపయోగించుకోడానికి వుపేక్షించిందంటే వారికో భయమున్నదేమో అన్పిస్తుంది-జనమంతా మాలాగే బేజారైకొనడం మానేస్తే....అదీ నిజమే!....శివకామయ్యగారి పగటి కలల్లో వొహాటి లక్షాధికారిగావడం, రెండు యమ్మెల్సీ కావడం! తద్వారా "గుత్తపెత్తం దారితనం" లాంటిదేదో సంపాయిద్దామనే తలంపోటీ....ఇవన్నీ సహకరించి అనండి సమిష్టిగా అన్నపాపం! ఆయన కంటికి కునుకుపట్ట నీడం లేదనుకోండి యిప్పటివరకూ-ఇవన్నీ ఎప్పటికి సాధ్యమోయేమో!..

"ఖర్చుమాని నిలవ చేయటానికి వారికి వారేసాటి!" అని అంటే ఆంధ్రదేశంలో అభ్యంతరముండదనుకుంటా ఎవరికీ ఐమీ!—

శ్రీ శివకామయ్యగారి దగ్గర నాకు తెలిసినంతవరకూ ఎవ్వలూ వొక్క కానీ గూడా ఆశించలేదు. మొన్న ఓఅతను చందాకోసం వాళ్ళింట్లోకి వెళ్ళి వో అణా సంపాయించుకురానడం చూసి, "అబ్బ! ఎంతకాలానికి వో అదృష్టవంతుణ్ణి చూడగలిగా పెద్దపులి పెరంటాళ్ళకు పెట్టుకున్నట్టుగా!—నిజంగా నేను ధన్యుణ్ణి! నువ్వు తరించావు వెళ్ళవోయ్? అన్నానతన్ని మనసులో అనుకుని, మొదట బిత్తరపోయి నాకేసిచూసి తర్వాత కాలరెత్తి విజయ గర్వంతో చూసుకుంటూపోయాడా ఆగంతకుడు!

యిహ ఇంటితతో ఆగినా బావుణ్ణు! ఎక్కడిదీ? మా వూరి జనం నిద్రకూడా నోచుకోలేదులావుంది. యే జన్మనించీ బకాయిపడ్డ పాప ఖర్మమోగానీ మమ్మల్ని యిన్సూరెన్సు వ్యాధి రూపేణా గూడా పీడించడం మొదలెట్టింది! (హర! హర! పాపం నశించుగాక!) యింకేంచేస్తారు? పాపం! నిరాశ్రయులు!-అనాథ రక్షకుడిక్కూడా విరిమీద కరుణ కలక్కుండా శ్రీ శివకామయ్య తన పూజల్లో దేవుడ్నికట్టి వోమూల పడేస్తున్నాడు. సత్యనారాయణవ్రతం లాంటి వెనో....పూజ చేయించడాని కొచ్చిన బ్రాహ్మడికి ఇవాల్సిన డబ్బుతో అతని జీవితాన్ని ఇన్సూర్ చేయడం!

కడుపుకు కాస్తతిని యిహ నడుం వాలుద్దామనుకునే సరికల్లా శ్రీ శివకామయ్య హాజరుకు తయారుగా వస్తారు! "రంగయ్యగారూ! మీకూ యేళ్లు పైన బడుతున్నాయి! చూశారూ! పెద్దవారవుతూన్న కొద్దీ మీలో సంపాయించే శక్తీ- బలమూ తగ్గిపోతుంటాయి. మనం ఎప్పుడు హఠాత్తుగా గుటుక్కుమనేదీ మనకెఱుక కాదని విషయం కదా! మరి మీ పిల్లలున్నారు చూశారూ.... పెళ్ళిళ్లు కావాలి. యీ రోజుల్లో ఇది అచ్చం డబ్బుతో కూడుకున్న సమస్య! యిహ చదువులు-అంతగా పెద్ద చదువులు చెప్పించకపోయినా నలుగురూ చదువుకోవాలంటేనే చాలా డబ్బౌతుంది! కన్నందుకు వాళ్ల కేదో విధంగా ఎంతో కొంత ముట్టజెప్పి మనదారి మనం చూసుకోవాలి గదా! మరి మీరేమాలోచించారు వాళ్ల భవిష్యత్తు?.... మరేమన్నా....నిలవ?!....

"అబ్బే! ఎక్కడిమాడి! మీకు తెలీన్దా మా సంగతి? లెక్కాడిలేనే పొక్కాడడం కష్టమాయిరి!" అని యే మధ్యతరగతి వారన్నా అంటారూ-యిహ మొదలు!

"ఇన్సూరెన్సు కల్పవృక్షంలాంటి దండీ మనకు! నెలకో నాలుగుచొప్పున కడితే పిల్లాళ్లెదిగేటప్పటికి ఐదునే లొస్తాయి. అంటే అవసరానికి కాదుకుంటాయన్నమాట! డబ్బు వుపయోగమే అంతగదండీ?" ప్రతీవాడి దగ్గరా శివకామయ్యగారు యిదే రికార్డు వేస్తూ, తీస్తూ సమయానుకూలముగా యింకో నాలుగు మాటల్తో-లేకపోతే యింకో నాలుగు రోజులు విడవకండా తిరిగో-యింకో నాలుగుసార్లు చెప్పిదేవెప్పో జనాన్ని వేపుకు తింటుంటాడు. ఆయన్నిచూస్తే అందుకే అందరికీ భయం!

మొన్న వొహాళ్ళింట్లో పెళ్ళి జరుగుతూంటే పందిట్లోకి వెళ్ళి తన మామూలు ధోరణిలో వో సెద్దమనిషితో "....మనం చస్తామమకోండి! మన పిల్లలు!....అని ఎదో అనబోంతుడగానే ఆయన సీరియస్‌గా అందుకుని "పెళ్ళి యిల్లని యింతమాత్రం జ్ఞానం లేదుటయ్యా? నీ యిన్సూరెన్సూ నువ్వూ యేట్లో దూకండి! పూకేం ఒద్దు!" అన్నాట్ట-దాన్తో తలవంపులై గుడ్ల నీరు గ్రుడ్లకుక్కుకుని ఆముదం తాగిన ముఖంతో బిక్కచచ్చి యేదో మాట్లాడబోయి తమాయించుకుని వూరుకున్నాడు.

శ్రీ శివకామయ్య తనపేరు ప్రభావంవల్ల నోయేమో పరమశివుడు గరళం మింగినట్లుగా అభిమానం పడకండా తిట్లూ కోపాలూ. తాపాలూ సహించి మింగివూరుకుంటాడు-నవ్వు ముఖంతో స్వీకరిస్తాడు. ఎదటివాళ్ళ నోళ్ళకు ఆయన సొంతంగా కనిపెట్టి తయారు చేసిన తాళమట అది! నాతో అన్నారోసారి.

యింకా యిలాంటివే ఎన్నోఉన్నా "గ్రంథ విస్తరణ భీతి" అనే దానితో శివకామయ్యగారినిక పూర్తిచేస్తూన్న ఒక్క మాట మాత్రం చెప్పి! "ధనాధారత ఆర్థిక శాస్త్రవేత్త; ధనయుగ నిర్మాత; నడ్డి ఋణదాత!" శ్రీ శివకామయ్యగారు! అని ఇక వేళ ఎప్పుడన్నా "విరుద ప్రధానోత్సవం" లో నేను బిరుదమివ్వడానికి సూచిస్తే యింతా చదివిన మీరెవ్వరూ అమోదించకపోరు అనుకుంటా!—

అసలుకి కథ!

ఆ బజారు చివర్ని వో ఆవిడవుంది. ఆవిడగారి ఆయన వోవట్టి అసమర్థ శిఖామణి అంటంలో ఆక్షేపణ ఎవరికీ వుండదనుకుంటా. ఆవిడగారు నెల విచ్చినట్టల్లాచేస్తూ వినయ విధేయతల్తో "జన్మజన్మాలకీ మా ఆవిడే నాభర్త!" అని తలుస్తూ సార్థకనామధేయుడని పిచుకుంటూన్నాడు పాపం తిప్పలు బడి ఎల్లాగో. ఆవిడ పేరు సుజాత. ఆ పేరు ఆవిడకు తగనిదని తెలిసిన వాళ్ళంటూవుంటారు. ఇలా వుండగా వోనాడు హఠాత్తుగా వాళ్ల బ్బాయికి జ్వరం తగిలింది. వాళ్ళింటికిపోయే అవకాశంకోసం ఎంతోకాలంనించీ కళ్ళప్పగించి ఎదురుచూస్తూన్న మన డాక్టరుగారికి పిలుపురానేవొచ్చింది. పిలుపు

[4 వ పేజీ చూడుడు]

మల్టి కాంప్లెక్స్
ఇంజక్షను

నరముల బలహీనతకు, అనేక రకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు,
రామ బాణము, 10 మి.లి. వయలు రు. 3-50 పోస్టేజి రు. 1-25
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ- 2.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైన మీ కెట్టికారణమువల్లనైన స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. షరా! ఆదివారము నాడు కూడా తెరువబడియుండును.
సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 9 వరకు.
మేనేజర్ కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
జాంపల్లి చమన్, సయీదియాలాడ్జ్ ఎదుట, పల్లిక్‌గార్డెన్ రోడ్,
హైదరాబాద్- (ఆం. ప్ర.)

వైద్య ప్రదర్శనము
జాతీయ రక్షణనిధి సహాయార్థం
గాంధి మెడికల్ కాలేజి, బషీర్‌బాగ్ హైద్రాబాద్‌నందు
1963 జూన్ 10, 11, 12, 13 తేదీలు
(ప్రతిరోజు ఉ॥ 9 నుండి 12 గం.
సా॥ 4 నుండి 8 గం.)
వైద్య విజ్ఞానాన్ని అవగాహన చేసుకొనుటకు సదవకాశం
మీరుకూడా వైద్య పరీక్ష చేయించుకోండి
వ్యాధుల నివారణ ఎట్లో తెలుసుకోండి
ఉచితంగా చలన చిత్రం ప్రదర్శించబడును.
ఈ సదవకాశాన్ని జారవిడుచుకోకండి!
ప్రవేశ రుసుం 0-25 న. పై. మాత్రమే

జగత్ప్రఖ్యాతినందిన
శతమూలికాదివ్యౌషధము
లోహభస్మసిందూరము 40 రోజులకు, రు/20-
మేహవాడ, సుఖవ్యాధులచే కలుగు బధ్ధి మధ్ధలు మాన్పి రక్తము శుభ్రపరచి, బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలబుతుబాధలు, సెప్టిక్ సమస్యలు మాన్పి సంతానము కలిగించును.
శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును
శ్రీ భుజంగరాయ వైద్యశాల
తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

9-6-1963 ఆదివారమునుంచి 15-6-1963 శనివారము వరకు

గ్రహగతి: వృషభములో బుధ, శుక్రులు 15 వరకు రవి-మిథునములో రాహువు15 నుంచి రవి-సింహములో కుజుడు-ధనుస్సులో కేతువు-మకరములో శని -మీనములో గురుడు-ధను,ర్మకర. కుంభ, మీనములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని-భరణి-కృత్తిక 1 పాదము

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము, అదృష్టము కలసివస్తుంది. సౌఖ్యము అనిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము, వైకల్యము, వైరము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 15 వరకు భీతి 15నుంచి సంపద. 10. 11. 12 తేదీలు మంచివి. అశ్విని-ప్రయత్నములో కార్యసాధనము. 10 బంధుదర్శనము రాజజన సల్లాపము, ఇష్టమిత్రగోష్ఠి మనఃశాంతివ్యయము. 14 బంధుదర్శనము నాటకములు సినిమాలు చూచుట. భరణి-ఆకస్మిక ధనవ్యయము. 10 బంధుదర్శనము వేదవిద్యా ప్రసంగములు. 11 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము . 15 బంధుదర్శనము అన్యస్థల నివాసము. ఇష్టమిత్ర గోష్ఠి చిత్రవస్త్ర ధారణ. కృత్తిక-విచిత్ర వస్తు లాభము. 11 బంధు దర్శనము కృషి విషయమై ఆలోచన. ఇష్టమిత్ర గోష్ఠి ఈఉత్సాహము 15 బంధు దర్శనము నాట్యదర్శనము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదము తో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము, శత్రుభీతి, కుటుంబ పీడ. హాని, నిర్బంధ పరిస్థితి సంప్రాప్తమవుతవి. 15 వరకు చలనము 15 నుంచి భీతి. 13, 14 తేదీలు మంచివి. రోహిణి-యత్నికృత కార్యాలస్యము. 11 బంధు దర్శనము అప్రియ వార్తా శ్రవణము 12 ఇష్టమిత్ర గోష్ఠి మనోవైకల్యము. మృగశిర-ధన విషయమై ప్రయత్నము. 12 బంధు దర్శనము చంచల మనస్సు ఇష్టమిత్ర గోష్ఠి తొందర మాటలు.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. లాభము అనిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని అనారోగ్యము ఇనుమడించిన భీతి, ధన నష్టము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 15 వరకు వ్యయము 15 నుంచి చలనము. 9,10.15 తేదీలు మంచివి. ఆర్ద్ర-నూతన వ్యాపార ప్రయత్నము. 12 బంధు దర్శనము సాధుజన సందర్శనము 13 ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము. పునర్వసు-యత్నకార్యదీక్ష. 13 బంధు దర్శనము దేవతాభక్తి ఇష్టమిత్ర గోష్ఠి కఠిన సంభాషణ.

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము ధన ప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సంతోషము త్రిగుణీకృతముగా ఉంటుంది. సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది. కాని హాని, విడువని వ్యసనము, దుడుగులు సంప్రాప్తమవుతవి. 15 వరకు ఆరోగ్యము 15 నుంచి ఇనుమడించిన వ్యయము. 9, 10. 11, 12 తేదీలు మంచివి. పుష్యమి-మిత్రమిత్రజన సహాయము. 9 ఇష్టమిత్ర గోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి. 13 బంధు దర్శనము మృదుమధుర పదార్థ భక్షణము 14 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్ర ధారణ. ఆశ్లేష-నూతన కార్య నిర్మాణము. 9 బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన. 10 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష 14 బంధుదర్శనము జ్యోతిష విద్యా ప్రసంగము ఇష్టమిత్ర గోష్ఠి నిర్మల మనస్సు.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని అవమానము, భేదము, హాని, క్లేశము సంప్రాప్తమవుతవి. 15 వరకు జయము 15 నుంచి ఆరోగ్యము. 9, 15 తేదీలు తప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. మఘ-మిత్రజన సల్లాపము, 10 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి కాల్యాటకము 14 బంధు దర్శనము ధన లాభము, పుబ్బ-వంచకులైన మిత్రులవల్ల మోసము. 10 బంధు దర్శనము శాస్త్ర ప్రసంగము. 11 ఇష్టమిత్రగోష్ఠి మధురపదార్థ భక్షణము 15 బంధుదర్శనము సంగీత సరస సల్లాపములు. ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము. ఉత్తర-ఆత్మబంధు వైషమ్యము 11 బంధుదర్శనము అన్య కులజులతో పరిచయము ఇష్టమిత్ర గోష్ఠి శయ్యాభోగము 15 బంధు దర్శనము శుభవార్తలు వినుట.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు. హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. స్త్రీలాభము ఒనగూడుతుంది. కాని హాని, పీడ, విరోధము, సంతాపము, విఘ్నములు సంప్రాప్తమవుతవి. 15 వరకు దరిద్రదశ 15 నుంచి జయము, 13. 14, 15 తేదీలు మంచివి. హస్త-రాజకీయ వ్యవహారభీతి. 11 బంధు దర్శనము అధిక వ్యయము, 12 ఇష్టమిత్ర గోష్ఠి కలసి వచ్చినపని చెడుట. చిత్త-రాజకీయ వ్యవహారాటంకము. 12 బంధు దర్శనము పుణ్యకథాశ్రవణము ఇష్టమిత్ర గోష్ఠి వృథా శ్రమ.

తుల:

చిత్త 3.4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధన ప్రాప్తితో అంతమవుతుందింతోషప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కార్యజయము ఒనగూడుతుంది. కాని అనారోగ్యము, సంతాపము, భీతి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 15 వరకు ఇనుమడించిన అనారోగ్యము 15 నుంచి దరిద్రదశ. 9 10, 15 తేదీలు మంచివి. స్వాతి-మిత్ర జనవశ కాల్యానుకూల్యము. 12 బంధు దర్శనము శరీర శ్రమ 13 ఇష్టమిత్ర గోష్ఠి ఇతరుల వలన శ్రమ. విశాఖ-ఆకస్మిక రాజసన్మానము. 13 బంధుదర్శనము దూర వార్తా శ్రవణము ఇష్టమిత్రగోష్ఠి చౌర భీతి.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంపద ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని అపరాధము. వ్యసనము, అనారోగ్యము, క్లేశము, ధన నష్టము సంప్రాప్తమవుతవి. 10,11,12 తేదీలు మంచివి. అనూరాధ-వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము. 9 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము. 13 బంధు దర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. 14 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. జ్యేష్ఠ-సంగీత సాహిత్య సరససల్లాపములయందు ఆసక్తి. 9 బంధుదర్శనము ధనసిక్కచ్చి 10 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము. 14 బంధు దర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట, ఇష్టమిత్రి గోష్ఠి స్త్రీసల్లాపము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1పాదము.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. ఆభరణప్రాప్తి యుండగలదు. కాని ఇనుమడించిన భీతి, కనుమడించిన వ్యయము, హాని క్లేశము సంప్రాప్తమవుతవి. 15 వరకు శత్రునాశము 15 నుంచి ఆరోగ్యము. 13. 14 తేదీలు మంచివి. మూల- స్వప్రజ్ఞా కార్యాలోజనము. 10 బంధు దర్శనము సుఖభోజనము. ఇష్టమిత్రగోష్ఠి శాంతిచిత్త. 14 బంధు దర్శనము ధనలాభము. పూర్వాషాఢ-అకారణ శత్రుత్వము 10 బంధుదర్శనము సత్పురుష సహవాసము. 11 ఇష్టమిత్రగోష్ఠి శుచియైనవస్త్రధారణ. 15 బంధుదర్శనము మతిమరపు. ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము, ఉత్తరాషాఢ-కించిద్ధనలాభము. 11 బంధు దర్శనము వ్యర్థముగా తిరుగుట. ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థ భక్షణము 15 బంధు దర్శనము క్రయవిక్రయ నైపుణ్యము.

మకరం.

ఉత్తరాషాఢ 2. 3, 4 పాదములు. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది, కాని దరిద్రదశ, క్లేశము, ద్విగుణీకృతమైన ఆపద, భీతి సంప్రాప్తమవుతవి. 15 వరకు చిత్తచాంచల్యము 15 నుంచి శత్రునాశము, 15 వ తేదీ మంచిది. శ్రవణం ప్రాణమిత్రవైషమ్యము, 11 బంధుదర్శనము అమితాహార భక్షణము 12 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. ధనిష్ఠ-క్రయవిక్రయమూలక ధనలాభము. 12 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము ఇష్టమిత్రగోష్ఠి అతినిద్ర.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం పూర్వాభాద్ర 1,2,3 పాదములు

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది, లాభప్రదమైన కాలము. శుభము ఇనుమడించి యుంటుంది. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. కాని హాని, కలహము, శోకము సంప్రాప్తమవుతవి.15 వరకు లాఘవము 15 నుంచి చిత్తచాంచల్యము. శతభిషం-రాజకీయ వ్యవహార జయము, 12 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. 13 ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్తు సందర్శనము. పూర్వాభాద్ర- రాజకీయ వ్యవహార జయము. 13 బంధుదర్శనము సంఘములో గౌరవము. ఇష్టమిత్రగోష్ఠి మంద వ్యవహారములు.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము. ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంత మవుతుంది. సౌఖ్య ప్రదమైన కాలము. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని కలహము, విడువని వ్యయము, త్రిప్పట సంప్రాప్తమవుతవి. 15 వరకు సంపద 15 నుంచి లాఘవము. 9, 10 తేదీలు మంచివి.ఉత్తరాభాద్ర-యత్నికృత కార్యసాధనము 9 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్య ప్రయత్నము. 13 బంధుదర్శనము సత్కథాశ్రవణము, 14 ఇష్టమిత్రగోష్ఠియత్నికృతకార్య సాఫల్యము. రేవతి-స్వాధికారాభివృద్ధి, 9 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము. 10 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము. 4 బంధుదర్శనము విద్వద్గోష్ఠి ఇష్ట, 1మిత్రగోష్ఠిఉల్లాసము.

శోణగిరివాస

రమణా!

శ్రీమతి

సూరినాగమ్మ

అదె యిదె యని తెఱచాటుగఁ
గదలుచునున్నాఁడు వానిఁ గలయఁగ లేకే
నెదఁ గుందుచు ని స్వేదితి
సదయత నన్ గావ రావె, సద్గురు రమణా ॥

జ్యోతిర్మయ రూపుఁడవై
నాతలఁపున నీవె నిలువ నగుఁగాక కటా
లాతినె? తొలఁగెద వేటికి
ఆతురనై వేఁడ భావ్య మగునా రమణా ॥

చను మామార్గంబున నని
జననుత నన్నునిపి దరికిఁ జేర్పక దూరం
బున నిల్చినాఁడ వక్కట
చనునే పెఱవానియట్లు జనకా రమణా ॥

గురు పని దలఁచెద నన్నన్
దరిఁ జేరఁగ గంప మొదవు దైవం బనినన్
బరిసరముల నిలువంజన
దరయఁగ నాతల్లి దండ్రి వందును రమణా॥

దారి తప్పి నడచు తనబిడ్డగతిఁగాంచి
తండ్రి యూరకుంట తప్పుగాదె
సంశమార్గమందుఁ జక్కఁగా నడిపించి
సత్యసుఖ మొసంగఁజనును రమణ ॥

చాలింపవె జాలం బీకఁ
బాలింపవె నిసుఁగు నన్నుఁ బరమ ప్రీతిన్
లాలింపవె మృదుభాషల
గోరింపవె తత్త్వమగును గురువర రమణా ॥

వెలిఁ దిరిగి యలసితిని, లో
పలికిం జని శాంతిపదము బరికింపంగా
దలఁచిన దారి నొసంగక
తలఁపుల బిగియించె జనని తగునే రమణా ॥

చల్లగ నను లోఁ గొనవే
తల్లీ యన నాఘనార్తిఁ దలఁగఁగఁ దలు పుల్
అల్లనఁ దెఱవక పైఁ పై
ఘల్లున గడియలు బిగించుఁగదవే రమణా ॥

శక్తివి నాజననివి, యను
రక్తిన్ జేయుని రాజరాజేశ్వరి నే
ముక్తి గను మార్గమున నా
సక్తిన్ నడిపింపు మంటిఁ జాలదె రమణా ॥

శక్తి గడుభ్రమలఁ జెట్ట వి
రక్తిన్ నీపదమె నాశ రణమగు నీవున్
శక్తికి వశ మైతి వొకవో
శాస్త్రేయుల దారి వలదు; చాలును రమణా ॥

హృదయ కమలదళంబులన్ జెదర
కుండ
నక్షర స్వరూపుఁడవై యలరు నిన్నుఁ
గర్మవాసన మసకగాఁ గాంచలేక
హస్త లిఖితాక్షరము గోరనగునె రమణ ॥

బాల్య మాదిగఁ గోరికల్ భగ్న మౌటఁ
దెలిసియుండియు మది వానిఁ దెగడ లేక
గడియ గడియకుఁ గోరుచుఁ గడకు విఫల
మగుట విలపించుచుండు నే ముదు రమణ ॥

కలదే యెన్నటికైనన్
దెలి బాధలు వీడి లోని వెలుగు గనఁగాఁ
గలపుణ్య మనుచుఁ జింతల
గలఁగెద మౌనముఁ దీర్పఁగదవే రమణా ॥

రక్షింపు మనుచు వచ్చిన
పక్షులకును మోక్ష మిచ్చి పాలించితి వా
యక్షీణకరుణతో నను
రక్షింపవె శాంతి నొసఁగి రమణా రమణా ॥

మృదు పదములు హృదయంబున
పది పదిగాఁ గొలువలేక పాపపుఁ గరముల్
గదియించి మ్రొక్క వెంచితి
సదయత నాతప్పుఁ గావు ఘనకా రమణా ॥

పలుకులు మధురసధారలు
గళలొలికెడు చూడ్కు లాత్మకాంతి సమూహం
బెలనవ్వు శాంతినిలయము
దలఁపున నీమూర్తి నిలుపఁ దగుఁ రామ రమణా ॥

అడవిధిని లోవచ్చియాదరముగ
హృదయ పీఠంబునందు నీ వెసగుదేని
కమ్మనగు పాదజలజము కడిగికుడిచి
సకల నిగమాగ మోక్షుల సన్నుతించి

(ఇంకాఉంది)

చిత్రసమీక్ష

"భరోసా"

దక్షిణాది కథాసంవిధానంతో, హిందీ తారాగణంతో మద్రాసులో తీసిన మొదటి చిత్రం "ఝూలా" అనంతరం తిరిగి వాసు ఫిలిమ్స్‌వారు "భరోసా" చిత్రాన్ని ప్రముఖ తారాగణంతో నిర్మించి జంటనగరములలోని రాయల్, మనోహర్ టాకీసులలో ప్రకాష్ పిక్చర్స్ ద్వారా విడుదల చేశారు. కొన్నాళ్ళు ధన మదోన్మత్తులైన వారు పేదవారిని పెట్టే పాట్లు నిరంతరం చూపించిన చలన చిత్ర పరిశ్రమవారు ఇప్పుడు ధనదాహం కల పేదవాడు తనకు అవకాశం యిస్తే ఎంత రాక్షసంగానైనా సరే ప్రవర్తించి ధనస్వామి కావడానికి తన సంతానాన్నయినా జమీందారుని చేయడానికి పడేపాట్లు చూపిస్తున్నారు. భరోసా చిత్రం ప్రాతిపదికయిదే. (ఇటీవలన తెలుగుతో వచ్చిన "తల్లీ బిడ్డలు" ప్రాతిపదికకూడా యిదే అయినప్పటికి కథాకథన ధోరణి వేరు) తన సంతానం సుఖపడాలన్న స్వార్థముతో ధనదాహం పెంచుకొని స్వామి ద్రోహానికి కూడా సాహసించి అన్యాయార్జితాన్నంతా వెచ్చించి పరువు పోయి చివరకు యథారీతిగా పేదతనపు ఇక్కట్లు చవిచూడవలసి వచ్చిన సేవకుడు రౌనక్ లాల్‌గా ఈ చిత్రంలో కన్హయ్యలాల్ సముచితంగా నటించాడు. ఆతన్ని అక్రమానికి పాల్పడవలదని నివారిస్తూ కూడా ఏమి చేయజాలక మాతృ సహజమైన ప్రేమతో కుమిలిపోయిన యిల్లాలుగా సులోచనా చటర్జి నటించింది. ఈ కథలో ప్రమోద ఘట్టం ఒకటిరాగా ఆ సందర్భంగా దక్షిణాది నాట్యతారలు శాయిసుబ్బలక్ష్మి "అడిరి నృత్యం" చిత్రములో చక్కగా యిమిడ్చారు.

కథాసారాంశం: ప్రముఖ వ్యాపారి అయిన రామదాసు (నాన్నాపల్సీకర్) అనారోగ్య పరిస్థితి వల్ల తల్లిలేని తన ఏకైక పుత్రుని తనపద్ద నౌకరుగా వుంటున్న రౌనక్‌లాల్‌కు అప్పగిస్తూ పోషణకై 25 వేల రూపాయలుయిచ్చి ఆస్పత్రిలో చేర్తాడు. డబ్బు చూడగానే రౌనకులాల్‌కు దురాశపుట్ట ఆధనంతో తానే ధనవంతుడు కావచ్చునని భావించి తన యజమాని చనిపోయాడన్న వార్త తానువిన్నట్లు నల్గురితోచెప్పి యజమాని అప్పగించిన పిల్లవానితో పాటు దూరదేశాలకు పోయి అక్కడ భూవసతి సంపాదించి కాలక్షేపం చేస్తూవుంటాడు. కొంతకాలానికి రౌనకులాల్‌కు కూడ ఒకకుమారుడు జన్మిస్తాడు, దానితో యజమాని కొడుకైన బన్సీ (గురుదత్)పై అసూయ కలిగి అతనికి విద్య చెప్పించక పొలం పనులు చేయిస్తూ తన కుమారుడు దీప్‌ను (సుధీర్‌కుమార్) ఉన్నత విద్యకై పట్నం పంపిస్తాడు, అదే గ్రామంలోని వసిస్తున్న తన మిత్రుడు శివరాజ్ కుమార్తె గోమతిని (ఆషాపరేఖ్) తన కొడుక్కు చేసుకుంటానని ఇరువురూ వాగ్దానం చేసుకొని కొంతడబ్బు పుచ్చుకొని మాటతప్పితే ఆస్తి అంతా వదలుకునేటట్లు కాగితం వ్రాయించుకుంటాడు. కాని గోమతి దీప్‌ను కాక బన్సీని ప్రేమిస్తుంది. చదువుకై పట్నం వెళ్ళిన దీప్ అక్కడ ప్లాట్‌ఫారం అనే అవారా (మహమూద్)తో అలసి నగరంలో జరిగే మోసాలను అకన్యాయాలను, అక్రమాలను చూచి అదేపంథాలో తిన జీవితానికి నాంది పేస్తాడు. అదే నగరములోవున్న జమీందారు లక్ష్మీప్రసాద్ (ఓంప్రకాష్)తో పరిచయము చేసుకొని తనూ ఒక పెద్ద వ్యాపారి కొడుకునని మోసగించి జమీందారు కుమార్తెను (నైనా) వివాహం చేసుకొనుటకు నిశ్చయించుకుంటాడు.

ఈసంగతి తండ్రికి తెలిసి ఒక పన్నాంగం పన్ని బన్సీని ఇంట్లో నుంచి వెళ్ళగొడ్తాడు. బన్సీని వెతుక్కొంటొమ్మని గోమతినికూడా పంపివేస్తాడు. గోమతి లేని సమయములో పెండ్లిమాటలకు వచ్చిన గోమతి తండ్రి నిస్సహాయస్థితి చూచి కాగితం ప్రకారం ఆస్తి అంతా కాజేసి దాన్ని అమ్మి ఆ డబ్బు తీసుకొని వచ్చి పట్నంలో జమీందారు కుమార్తెతో తన కుమారుని వివాహానికై యిచ్చేస్తాడు. చివరకు బన్సీ, గోమతి, శివరాజ్‌లు పట్నం చేర్తారు, ప్లాట్‌ఫారం ప్రియులాలు (సుభాష్‌చేత) నడుపుతున్న హోటల్‌లో జీవిస్తుం

వాళ్లుముగ్గురూ !.... ఆవిడొక్కతీ !....

[కె వి పేటి తరువాయి]

వచ్చిందే తడవుగా అలస్యంజేస్తే చెయిజారిపోతుందేమోనని భయంచాతనంచి సరంజామానూ అప్పిచ్చి సర్దుకుని ఆవిడమన్నలు పొందేందుకి ప్రయాణంకట్టాడు. వచ్చిరావడంతోనే డాక్టరుగారిని నవ్వుతూ పలకరించి కాఫీ అందించింది ఉవ్విపోయిన డాక్టరుగారు గుక్కతిప్పుకోకండా మామూలు ధోరణిలో తన మాటకారితనాన్ని రుజూ చేసుకుంటామనే వుద్దేశంలో పడి కొంత దూరం కొట్టుకుపోయి వచ్చినపనే మరచిపోయి నంతపనయి తీరా ఆవిడ చివరికి గుర్తుకుతెచ్చేంత వరకూ తేరుకోలేకపోయాడు పాపం! వాళ్ళబ్బాయిని చూసేసి ఓ ఇంజెక్షనిచ్చి, మందిచ్చి రేపొద్దున్న మళ్ళీ వస్తానని చెప్పి మరీ వెనక్కి తిరిగేడు. "మా వారి జాతకం చూడరూ?" వెళ్ళే డాక్టర్ను మాటల్తో ఆపిందా నిడ. కట్టేసినట్టు నుంచుండిపోయాడు డాక్టరు. చెయ్యిచ్చి కళ్ళప్పగించి చూస్తూనించూన్నాడు ఆవిడగారి ఆయన. ఆవిడ జెంచిమీద కూచుంది. ఆవిడని చూసిన వారెవరికీ లక్ష్మి (డబ్బు)కీ ఆవిడకీ పడక యీవడతో వేగలేక ఆమె ఆశ్రమంనించి పలాయనం చిత్తగించిందనీ అన్పించదు. డాక్టరుగారు అతనిచేతిని అతినిశితంగా పరిశీలించినమీదట "వీరి జాతకానికేముండి? అమోఘంగావుంది-యింకో పాతికేళ్ళనరకూ చలను లేకండా బ్రతుకుతారు. ఆపైనుటూరూ—వోటి రెండు గండాలున్నయ్! మీకో పెద్ద అదృష్ట యోగం వున్నట్లు రేఖలు చెబుతున్నాయ్. యింకా యిద్దరు ఆడపిల్లలు కలగాల్సుంది మరి...." ఆవిడ వీధిదాకా వొచ్చి వీడ్కోలిచ్చి సాగనంపింది—

డాక్టరు వాళ్ళమొత్తదిగడం కళ్ళారాచూశారు శివ, సుందరం. వాళ్లు విస్తుపోయి పొరబాటు పడుతున్నామేమో తీరా అని కళ్లు నులుముకుని మరీ చూశారు. ముమ్మూర్తులా సత్యమూ తే! దాంట్లో సందేహం యేమాత్రమూ లేదు. కానీ సత్యమూ తే విటి? విళ్ళింటికి రావడమేమిటి? అని ఎవళ్ళమటుకూ వాళ్ళకే లోలోపలే అనుమానం పట్టుకు పీడిస్తోంది. దాన్ని దిగమింగుకుని "నువ్వు రోజూ వేట్టికి కలవకపోతే యిటువేపుగా బయల్దేరాం..." అని తేనెనవ్వుకొని తెచ్చిపెట్టుకుని మిత్రత్రయం వెనక్కుమళ్ళారు.

ఆ మార్నాడూ అదే వేట్టికి సత్యమూర్తి ఆ యింట్లోంచి బయటకురావడం విళ్ళ కళ్ళబడడంతో విరి అనుమానం కాస్తా ధృవపడింది.

మూడోనాడూ చూశారు. అదే దృశ్యం కళ్ళబడ్డంతో వాళ్ళల్లో ఒహడు వాళ్ళకే తెలికండా యింత ప్రయోజకుడవటం మూలాని అనుమానం కాస్తా అవమానముగా పేరు మార్చుకుంది విరిపట్ల.

ఆవిడగారి అభిమానపాత్రులయేందుకి ఎవళ్ళకివాళ్ళు విడివిడిగావ్యూహాలు పన్నడం మొదలెట్టారు. కలసి తిరగడం అంత ప్రయోజనకారికాదనుకున్నారు గామాల్ను మానేశారు. ముగ్గురూ వొకే గమ్యానికి చేరడానికి లక్ష్యాలను వెదుక్కోవాల్సి రావడంతో ఇది వరకటిలా తీరిగ్గా జనంతో మాట్లాడేందుకి తీరిక దొరికిందిగాదు. ముఖాముఖాగా తిరుగుతున్నారు ముగ్గురూ కాలుగాలిన పిల్లుల్లా. ఊరు ముక్కున వేలు వేసుకుంది!

మర్నాడు శివకామయ్య చొరవ చేసుకుని ఆవిడముందుకెళ్ళి నిలబడగలిగాడు చెప్పదల్చుకున్న నాలుగు ముక్కలూ చెప్పేందుకి ధైర్యాన్ని పుంజుకుంటూ సవినయంగా, ఆవిడ కాఫీ యిచ్చి కూచోమంది. నవ్వును చిందిస్తూ గాలిలో తెలిపోయాడున కుర్చీలో జేరిగిలబడి తన వుపన్యాసధోరణిని మొదలెట్టాడు, "మన, కాస్త రెక్కా డొక్కా ఆడే రోజునే మన పిల్లల భవిష్యత్తులోకి తొంగి చూడాలండి! మగపిల్లల చదువులూ, ఆడపిల్లల పెళ్ళిళ్ళూ అవ్వి మీరు చేయాల్సినవేగా—అనుకోకూడదు గానీ కీడెంచి మేలెంచమన్నారు, వొకవేళ ఆయన పోతారే అనుకోండి! మీ అందరి పనీ?....మీలే ఆలోచించండి నేనన్నాననిగాదు! ప్రతీ వెలాపది ఇన్స్యూరెన్సు కడితే చూశారూ! వొకవేళ ఆయనపోతే మీకు వెంటనే పదివేలొస్తాయి. పిల్లల చదువులూ పెళ్ళిళ్ళూ...మీరాజవాళ్లగదా! వెనకాతల యేంవుంది కనకా? మీ ఘటమూ సుఖంగా వెళ్ళిపోతుంది, అంతగా యిపుడు మీరు కష్టే పరిస్థితిలో లేకపోతే పంటలాచ్చేదాకా మీ పేర యీ రెణ్డెల్లూ నేకడతా లెండి! తర్వాత చూసుకోవచ్చు మనలోమనం! యేమంటారు?" అని ఏకధాటిగా తన వాగ్ధోరణిని రికార్డులా సూటిగా సాగనిచ్చాడు.

తన చేతినుంచే కడతానంటూ నాన్నాడుగిదాని ఆవిడ వెంటనేవొప్పేసుగుంది!—

పొద్దుట్నించీ ఎదురుగ్గా పెళ్ళిళ్ళ పేరయ్యగారింట్లో తిష్ఠన్మూర్తులై పొంచి కూచుని పరికిస్తూన్న మహాకవి సుందరరామయ్యగారి కళ్లముందు నించే డాక్టరు వెళ్ళిన వోగంటకి శివకామయ్య రావడం వెళ్ళడం జరిగింది.

కవిగారి కళ్లు కోపంతో కొంకోఅంలాడాయి!—

వళ్లు తాపంతో తహతహలాడింది!—

ఆఖరికి శివకామయ్య గూడా "విజిటర్లలిస్టు"లో నమోదయినాడే! నేంకాలేకపోతిననే పరాభవాగ్నితో వొళ్ళంతా వెర్లు పాకినట్టుగావుంటే సిగరెట్ తీసి వెలిగించి అగ్నిలో ఆజ్యం పోసినంతపనీ చేశాడు కవిగారు.

ప్రతీకారవాంఛ పెరిగింది!—

మెదడులో ఐడియా తిరిగింది!—

ప్రశాంతంగానిద్దరోయాడారోజుని, తీయని కలలమైకు తికమకపెడుతుంటే మర్నాడుదయం ఇస్త్రీమడతల్తో కాఫీ తాగి పీక్లీ చేత్తో పుచ్చుకుని అందరికంటే తనే ముందు హాజరయాడు ఆవిడగారింటికి!

అవ్వేళేదో టాఫెస్ చేసినట్టున్నారు. అదీ, కాఫీ యిచ్చి కూచోడానికి అదే పాత కుర్చీని చూపించింది. మొహమాటాన్ని నటిస్తూనే పుచ్చుకున్నారు కవిగారు ఆవిడగారు చేసిన గౌరవానికి పుబ్బి తబ్బిబ్బవుతూ.

"మీకు కళలు పదవడం అలవాటుందాండీ?" అనడిగేదు సంభాషణ ఎలా మొదలెట్టాలో తెలిక.

(యింకా వున్నది)

బాల్ విహార్

విజ్ఞానాభివృద్ధికి నిచ్చెనలు

తమ్ముళ్ళూ, చెల్లాయిలూ,

తాను పెద్దచదువులు చదవాలనీ, మంచి ఉద్యోగం సంపాదించుకోవాలని, అందరిచేత మెప్పు పొందాలని ప్రతితమ్ముడూ, ప్రతి చెల్లాయి అనుకొంటూ వుంటారు.

మన ఇళ్ళలో కూడా నిత్యము వింటూనే వుంటాం— అమ్మా, నాన్నా మొదలయినవారిమాటలు మనకే ఎప్పుడయినా క్లాసులోఫస్టు మార్కు వచ్చినప్పుడో, లేక స్కూల్లో బహుమతులు గెలుచుకొన్నప్పుడో అమ్మ అంటూ వుంటుంది— 'మా అబ్బాయికేం బంగారం. ముత్యం. పెద్ద నౌకరీచేసి, వేలకు వేలు సంపాదిస్తాడు" అని.

మరికొందరయితే:- 'ఇవ్వాళ్ళ స్కూల్లో అందరి చూపులూ మా అబ్బాయి మీదనే. కాస్త "దిష్టి" తీసిపోయండర్రా!" అని అంటుంటారు.

"మా వాడికేం. లక్ష్యణముగా చదువు కొంటాడు- రేపు యీ వాల్టికల్లా కలెక్టరు అవుతాడు", అని మరికొందరు చిన్నతనము నుంచే పిళ్ళవాళ్ళకు, వాళ్లశక్తికి మించిన ఆశలు వప్పచెబుతూ వుంటారు.

నిజమే. బొమ్మ పొగిడినట్లో లేక అమ్మ చెప్పినట్లో - మనలో అందరికీ గొప్ప వాళ్లము కావాలని వుంటుంది. కావాలినిజమే. అంతసులభంగా ఎలాకాగలుగుతాం? బొమ్మ పొగిడినంతమాత్రాన మనం పెద్ద పెద్ద పదవులను పొందగలిగితే, ప్రపంచంలో ప్రతి అమ్మా పర్తి కుమారుణ్ణి పొగడుతుంది. పర్తి పిల్లవాడు గొప్పవాడవుతాడు—.

ఇంతకూ "అన్నయ్య" చెప్పేదేమంటే ప్రతిదానికీ కొంత కృషి అవసరం. మన పూర్వీకులు చెప్పినట్లు ఆ"కృషి" సక్రమంగావుంటే సాధించలేనిదేదీ యీ ప్రపంచములో వుండదు.

"కృషి"అంటే పెద్దగాకొండలు పగులకొట్టక్కరలేదు. రాళ్లు మోయనక్కరలేదు. మనం చిన్న పిల్లలం కాబట్టి యీ వయస్సులో చేయపలసినదల్లా ప్రపంచములోని అన్ని రంగాలకు సంబంధించిన పెక్కు విషయాలను గురించి తెలిసికోవటమే. అలాతెలిసికోవటాన్నే- విజ్ఞాన సముపార్జన అంటాం.

విద్యాభ్యాసం అనంతరం, నిత్య జీవితంలోకి అడుగు పెట్టాముంటే- అడుగడుగునా యీ లోకజ్ఞానము కావాలి. విజ్ఞానంలేనివాడు ఏరంగములోనూ సఫలుడు కాలేడు.

సఫలత, విఫలత మాట అలావుంచి విజ్ఞానం ప్రతిమానవునికీ శోభను చేకూరుస్తుంది. విజ్ఞానము వున్నపుడే అతను నిండుకుండలాగా కనుపించగలడు. అతని జ్ఞానసంపదను ఏనాటో ఒకనాడు లోకము గుర్తిస్తుంది. ఆక్షణంనుంచే ఆవ్యక్తి ఎక్కడకు వెళ్ళినా సన్మానాలు- సత్కారాలు.

విజ్ఞానం సంపాదించుకోవటంవల్ల ఆత్మ విశ్వాసం ఏర్పడుతుంది. తాను జీవితంలో కొంత నేర్చుకోగలిగానానే తృప్తి వుంటుంది. ఆత్మ విశ్వాసం "గర్వం"గా మారనంతకాలం, తమకూ, ఎదుటి వారికీ ఆనందాన్ని, ఆప్యాయాన్ని, పీటికి మించిన ప్రయోజనాన్ని కల

ప్రకటన

సి. జి. కీర్తికర్, కె. రాఘవన్ నాయర్, సి. సన్యాసిరావుగారలు రంగంపేట, వరంగల్ లోయున్న మా సర్వీసు స్టేషనులో 1-6-1963 నుంచి యుద్యోగములలో లేరు. వారికి మా సర్వీసు స్టేషన్‌కు ఎంత మాత్రము సంబంధము లేదు. ఎవరైనను వారలతో ఏవిధమైన వ్యవహారములు జరిపినను అట్టిది వారి స్వంత బాధ్యత మీదనే యుండగలదు.

మదూరి మోటార్స్ తరఫున

బషీర్‌బాగ్, హైదరాబాద్ తేది: 7-6-1963 } భాగస్వామి

రేపే ప్రారంభం

స్టైలో డ్రెస్

సర్దార్ పటేల్ భవన్ — కోఠి బస్ స్టాండ్ వద్ద
సుల్తాన్ బజార్ — హైదరాబాద్.

అధునాతనమైన దుస్తులు, మేజోళ్ళకు ఆధునికమైన కేంద్రం

(A. 1)

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

దిగువ సుదాహరించిన పనికి పర్సంటేజ్ పద్ధతులలో 26-6-1963 బుధవారం మధ్యాహ్నం 13-00 గం. వరకు నిర్ణీత ఫారంలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

	పని యొక్క అంచనా విలువ రు.	ధరావతు పైకం రు.
కాజీపేట గుడ్స్ యార్డు తిరిగి మార్పు చేయుట టైప్ II 75 యూనిట్లు టైప్ III 27 యూనిట్లు టైప్ III 4 యూనిట్లు టైప్ IV ఒక యూనిట్ క్వార్టర్ల నిర్మాణం.	5,10,000/-	10,000/-

పని ప్రారంభించుటకు ఉత్తర్వులు తీసుకొన్న తేదీనుంచి 12 నెలల లోపు పనిపూర్తి చేయవలెను.

ఇతర వివరములు మరియు ప్రతిది రు. 2/- ఖరీదయ్యే టెండర్ ఫారమును డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

హైదరాబాద్, ముషీరాబాద్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌చే దిగువ పనులకు పి. డబ్ల్యు. డి. హౌసెస్, రైల్వేలు, మున్సిపాలిటీలలో రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి ప్రత్యేక కవర్లలో సీల్డు టెండర్లు 26-6-63 సా॥ 3-0 గం.వరకు అందునట్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సా॥ 3-30 కు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు స్వరూపం	టెండర్ షెడ్యూలు ఖరీదు	నగదులో చెల్లించవలసిన డిపాజిట్	టెండర్ షెడ్యూలు పొందుటకు తేది
1.	(కరీంనగర్ జిల్లా) హుజూరాబాద్ వద్ద బస్ స్టేషన్ నిర్మాణం.	K-2	రు. 5-10	రు. 794/-	10-6-63

టెండర్ షెడ్యూళ్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలంగాణ ముషీరాబాద్ హైదరాబాద్‌నుండి పనిరోజులలో డబ్బు చెల్లించి పొందవచ్చును. కోరబడిన డిపాజిట్ పైకమును నగదు లేక బ్యాంకు డ్రాఫ్టు ద్వారా ఎగ్జిక్యూటివ్ (తెలంగాణ) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్ హైదరాబాద్‌కు చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు. వివరము కొరకు డ్రాయింగులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్‌నందు ఆఫీసువేళలలో లభించును.

హైదరాబాద్ 4-6-1963 } (సం) ఎమ్. వి. సూర్యప్రకాశం సూపరింటెండింగ్ ఇంజనీర్

సబార్డినేట్ జుడీషియరీపై హైకోర్టులకు ఆధిపత్యం

శ్రీనగర్‌లో జరిగిన ప్రధాన న్యాయమూర్తుల సమావేశం ఏకగ్రీవ సూచన

శ్రీనగర్, జూన్ 8

సబార్డినేట్ జుడీషియరీపై సర్వాధిపత్యం హైకోర్టులకు వదలాలని హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల సమావేశంలో అభిప్రాయం వెల్లడించబడింది.

లా కమిషన్ 14వ నివేదిక సిఫార్సుల దృష్ట్యా రాజ్యాంగములోని 233, 234, 235 నిబంధనలు సవరింపబడాలని కూడా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు సూచించారు. యీ సమావేశానికి పంజాబ్, హరియానా హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు తప్ప అందరూ హాజరైనారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా సమావేశాన్ని ప్రారంభించారు. మూడు దినాలు సాగిన యీ సమావేశము మొన్న ముగిసింది.

హైకోర్టుల్లో పరిష్కారంకాకుండా పడి ఉన్న కేసుల విషయము కూడా చర్చించబడి చాలవరకు యీ విషయములో ప్రగతిసాధించబడినట్లు భావించబడింది.

సబార్డినేట్ జుడీషియరీ, వివిధ కోర్టులలోని మినిస్టీరియల్ సిబ్బంది రిటైర్మెంటు వయస్సు 58కి పెంచాలనికూడా సూచించబడింది. దేశమంతటా 1961 అడ్వొకేట్ల చట్టం ప్రకారం ఒకే నిబంధనావళి ఉండేట్లు ముసాయిదా తయారు చేసేందుకు ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులతో ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. ——

బోడగట్టుగ్రామంలో దొంగతనం

(గోలకొండపత్రిక విలేఖరి)

బోగిపేట, జూన్ 8

అదోనీతాలూకా బోడగట్టు గ్రామంలో మే 31వ తేదీ రాత్రి వాకలి దుర్గయ్య యింటిలో దొంగలు పడి 158 రూపాయలవిలువగల బంగారము, వెండి, బట్టలు, తదితరవస్తువులు ట్రంకుయుక్తముగా అపహరించారు. వెంటనే పాపన్నపేట పోలీసులు పంచనామాచేసి అదేగ్రామానికి చెందిన మాద్గి కిష్టయ్యలను వ్యక్తిని పట్టుకున్నారు. బోగిపేట మేజిస్ట్రేట్ యీ నెల 4వ తేదీన కిష్టయ్యకు రెండుమాసాల శిక్ష విధించినట్లు తెలుస్తున్నది.

సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ రాంప్రసాదు చేసిన కృషి ప్రశంశనీయమైనదిగా ప్రజలు భావిస్తున్నారు.——

తెనాలి తాలూకా గ్రంథాలయ మహాసభలు

తెనాలి, జూన్ 8

శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య అధ్యక్షతన తెనాలి తాలూకా గ్రంథాలయ మహాసభలు గత నెల 31న మాండలేశ్వరపురం (మందూరు)లో కడు వైభవంగా జరిగాయి. శ్రీ శరణు రామస్వామి చౌదరి మహాసభలను ప్రారంభించారు. ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ గరికపాటి రామారావు (మందూరు) తమ స్వాగతోపన్యాసములో గుంటూరు మండలంలో గ్రంథాలయోద్యమకారులుచేసిన కృషిని ప్రస్తావించారు. సభల సందర్భంలో తాలూకా గ్రంథాలయ దర్శిని పేరిట ఒక ప్రత్యేక సంచిక విడుదల చేయబడినది. ఈ సంచికలో గ్రంథాలయాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రముఖులువ్రాసినవ్యాసాలు వున్నవి.

బోయన్‌పల్లిలో 2 విద్యా సంస్థల భవనాలకు శంకుస్థాపన

హైదరాబాద్, జూన్ 8

నేడు ఉదయము 9 గంటలకు బోయన్‌పల్లి ఉన్నత పాఠశాల భవనానికి బాలికా మాధ్యమిక పాఠశాల అదనపు భవనానికి రాష్ట్ర మంత్రులు శ్రీ బి.వి. గురుమూర్తి, డా॥ యం. చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు.

బోయన్‌పల్లి విద్యాకమిటీఅధ్యక్షులు శ్రీయం. కృష్ణారెడ్డి స్వాగతమిచ్చారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. లక్ష్మీనరసింహాచారి కమిటీ నివేదిక చదివి, పాఠశాల స్థితిగతులను వివరించారు.

అధికార అనధికార ప్రముఖులతో కూడిన యీ సమావేశము బోయన్‌పల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో జరుపబడినది. రాష్ట్రప్రణాళికామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తమ ఉపన్యాసములో విద్యా కమిటీ సల్పుతున్న కృషిని అభినందించారు.

తర్వాత జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం భోజ్‌రెడ్డి పాఠశాలలను గురించి మాట్లాడుతూ వీటికి తగిన వసతులు కల్పించటానికి ప్రయత్నిస్తామన్నారు.

శ్రీ బి. వి. గురుమూర్తి సుదీర్ఘోపన్యాసములో విద్య-దాని ప్రాముఖ్యమును గూర్చి ప్రస్తావించారు. నిర్బంధ విద్య, స్త్రీ విద్య మరియు వయోజన విద్యల గురించి ఆయన వివరముగా సభికులకు తెలుపుతూ వాటికొరకై ప్రతివారు యథోచిత కృషిచేయాలన్నారు. అంతకు క్రితము విద్యాకమిటీ సభ్యులు శ్రీమహమ్మద్ హాషిమ్ తెలిపిన సర్దూమీడియం విద్యార్థులకు గలుగుచున్న యిబ్బందులను గురించి మంత్రి శ్రీ బి.వి.గురుమూర్తి ప్రస్తావించి వాటిని పరిశీలించగలమని, వీలైతే తగిన సహాయము చేయుటకు వెనుకాడబోమన్నారు. ముఖ్యముగా తాము కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పథకాల ప్రజల ప్రతినిధిగా యీ పాఠశాల అభివృద్ధికొరకై పాటుపడుటయే తమయర్థమన్నారు.

శ్రీమతి సరోజినీదేవి [బాలికా మాధ్యమిక పాఠశాల] ప్రధానోపాధ్యాయిని వందన సమర్పణ చేశారు. జాతీయ గీతముతో సమావేశము సమాప్తమయింది.

ఆయుధసహాయాన్ని కాశ్మీర్ సమస్యతో ముడిపెట్టరని శ్రీకృష్ణమాచారి ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 8

అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా దేశాలలో ఇండియా పట్ల అపారమైన సానుభూతి, మనకష్టాలను ఎదుర్కొడములో సహాయం చేయాలన్న ఆతురత ఉందని కేంద్ర ఆర్థిక రక్షణశాఖలు సమన్వయ సాధకమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న యిక్కడ కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశములో పేర్కొన్నారు.

శ్రీ కృష్ణమాచారి ఇటీవల పశ్చిమ దేశాలలో పర్యటించిన విషయం మా పాఠకులకు విదితమే. ఆయన తన పర్యటన ఫలితాలను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి నివేదించారు.

అమెరికా బ్రిటన్ దేశాలు కాశ్మీర్ సమస్యపై కొంతఆసక్తి చూపిస్తున్న మాట వాస్తవమే అయినప్పటికీ, కాశ్మీర్ సమస్యను ఆయుధ సహాయం చేయడములో ఆ ఉభయ దేశాలు ముడిపెట్టరన్న విషయం తాను ఖచ్చితముగా చెప్పగలనని కృష్ణమాచారి అన్నారు.

ప్రెసిడెంట్ కెన్నెడీతో తనచర్చలు అత్యంత సంతృప్తికరంగా జరిగినవని ఆయన వర్ణించారు.

భారత సమస్యలను క్షుణ్ణముగా పరిశీలించి ప్రెసిడెంట్‌కు సలహా ఇవ్వడానికి మేధావులున్నారని అన్నారు.

పాకిస్తాన్ ఆక్షేపణలు తెలియజేసినప్పటికీ అమెరికా చేసే ఆయుధ సహాయముపై దాని ప్రభావం పడదని, ఎదురుచూసే ఈ ఆక్షేపణలు సక్రమమైనవి కావన్న అభిప్రాయం అక్కడ ఉందని కృష్ణమాచారిఅన్నారు.

నిన్న జరిగిన పార్టీ సమావేశానికి శ్రీ మహావీర్ త్యాగి అధ్యక్షత వహించారు. 30 మంది సభ్యులు హాజరయినారు.

ఆ దేశాలలోని నాయకులతో, అధికారులతో తాను జరిపిన చర్చలలో భారతదేశం అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని వైనాదురాక్రమణ ఉద్దేశాన్ని దాన్ని ఎదుర్కొడానికి ఇండియాకు కావలసిన ఆయుధసహాయాన్ని వారికి వివరించానని అన్నారు.

బ్రిటన్‌లోని లేబర్ పార్టీ ఇండియాపట్ల అత్యంత సానుకూల్యముగా ఉందని ఆయన అన్నారు.

బ్రిటన్‌లోని పాకిస్తాన్ లాబీలు ఇండియా పొందే ఆయుధసహాయాన్ని అరికట్ట జాలవన్న విశ్వాసం తనకు కలదని కృష్ణమాచారి అన్నారు.

బిస్కిరియా నూనె వస్తు సామగ్రి

ఉత్పాదనలో 50 శాతం పెరుగుదల

ఊఫా, జూన్ 8

దక్షిణ ఊరల్సేలోని స్వయంపాలక రిపబ్లిక్ బష్కిరియా ముఖ్యనగరం ఊఫా, నూనెశుద్ధి, నూనె వస్తు సామగ్రి తయారీని సాంద్ర నవీన సాంకేతిక పద్ధతులద్వారా కొలదీ సంవత్సరాలలోనే ద్విగుణీకృతం చెయ్యగలిగింది. ఈ దృష్ట్యా సాంకేతిక పునర్నిర్మాణాలకు పెట్టబడిన ఖర్చులలో 10 శాతం పొదుపు చెయ్యబడ్డది. ఈ నూతన అమరికలవల్ల నూనె ఉత్పాదక సామర్థ్యం రోజుకు 600 టన్నుల మేరకున పెరిగింది.

ఊఫా నూనెశుద్ధికర్మాగారం దగ్గర గ్యాసును విడగొట్టే ప్రక్రియలు కూడా కొత్తవి అమరికై నాయి. ఇక్కడ ప్రొపేన్, బూటేన్ మొదలయిన విలువైన రసాయనిక పదార్థాలు ఉత్పత్తి అవుతుండటం విశేషం" ఉత్పాదక ప్రక్రియలు చాలా వరకు ఆధునికీకృతమైనాయి. శ్రామికోత్పాదనను పొదుపుచెయ్యటంలో సప్త వర్ష ప్రణాళిక లక్ష్యాలను నిర్దేశిత కాలానికంటే ముందుగా సాధించి ఊఫా నాలుగేళ్ళలో నూనెఉత్పత్తిని 50 ప్రతిశతం పెంచటం హర్షణీయం.

కెన్యా పార్లమెంటుకు డిప్యూటీ స్పీకర్‌గా భారతీయుని ఎన్నిక

నైరోబి, జూన్ 8

కెన్యా పార్లమెంటు యొక్క ప్రతినిధుల సభకు ఒక ఇంగ్లీషువ్యక్తి స్పీకర్‌గా, డిప్యూటీ స్పీకర్‌గా ఒక భారతీయుడు ఎన్నికైనారు. దేశములో పేర్పడ్డ నూతన పరిపాలన వ్యవస్థలో అందరికీ విస్తృతముగా ప్రాతినిధ్యం కల్పించాలన్న కెన్యట్టా ప్రభుత్వ ప్రయత్నమే వారి ఎన్నికకు కారణం.



హైదరాబాద్-ఎ

సోమవారం జూన్ 10

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 యామర్తి వరలక్ష్మి 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 ఎ. ఆర్. గజేంద్రగడ్కర్: వేణువు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండి రిలే), 1-00 బిస్మిల్లాఖాన్ బృందం: శహనాయ్ 1-30 లలిత సంగీతం: 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 హిందీలో కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 భ్వామీగీత్ 7-30 హైదరాబాద్ బి వలె, 8-30 ఢిల్లీనుండి రిలే. 8-40 హైదరాబాదు బి. వలె, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 దేవేంద్ర మరుదేశ్వర్: వేణువు 9-45 రసమయి సాహిత్య కార్యక్రమము, 10-00 భక్తి రంజని (విజయవాడనుండి రిలే), 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, యామర్తి వరలక్ష్మి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఎస్. పినాకపాణి:నోరి నాగభూషణం: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్ మృదంగం 8-30 హైదరాబాద్ ఎ వలె, 8-40 ఎస్. పినాకపాణి 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (హైదరాబాద్‌నుండి రిలే. 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగం కదంబ కార్యక్రమము, 7-30 ఎస్. సి. హెచ్. కృష్ణమాచారి వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 హైదరాబాద్ వలె, 8-30 హైదరాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఎస్. సి. హెచ్. కృష్ణమాచారి: వయొలిన్, 1-30 భారతదేశం: చైనా భూతము రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరీ హైదరాబాద్ నుండి రిలే, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 సంగీత కచేరీ (హైదరాబాద్‌నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీనుంచి రిలే, 9-30 ప్రసంగం 9-45 రసమయి హైదరాబాదునుండి రిలే), 10-00 కృష్ణశాస్త్రి కృతులు: 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

10 వ సంయుక్త వారము!

వాల్టా ప్రొడక్షన్స్:

పరువు ప్రతిష్ఠ

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కన్నాంబ.

సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-30, 9-30.

ప్యారడైజ్ సికింద్రాబాద్ ఆటలు: 3-00 6-30, 9-30.

మరియు లక్ష్మి- వరంగల్ శ్రీప్రభాత్- నిజామాబాద్

—వాణీ రిలీజ్.

9 వ సంయుక్త వారం

పాహీర్ యొక్క శ్రావ్యమైన పాట వినండి.

బి. ఆర్. ఫిల్మ్స్:

గుమ్‌రాహ్

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. ఛోప్రా. సంగీతం: రవి.

సంభాషణలు: అక్తరుల్ ఇమాన్.

తా: అశోక్‌కుమార్, మాలాసిన్హా, సునీల్‌దత్.

దిల్‌షాద్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు గుల్జార్ — బారంగాబాద్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

కమ్మని హాస్యం, శ్రావ్యమైన పాటలతో మైమరపించు చిత్రం

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

"భరోసా"

తా: గురుదత్, అషాపరేఖ్, మహమూద్, సుఖాఖోటె, ఓంప్రకాష్, కన్హయలాల్, సుదీష్‌కుమార్, లలితాపావర్.

దర్శకత్వం: కె. శంకర్. లిరిక్స్: రాజేంద్రకృష్ణ సంగీతం: రవి.

రాయల్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

2 థియేటర్లలో నేడు, రేపు 4ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30 గం.

రాయల్‌లో ఉ॥ 10-00 గం॥ నుండి 1-00 గం॥ వరకు అడ్వాన్స్ బుకింగ్.

మరియు ముకరం జాల్నా చిత్రలేఖ వీడర్ రమేష్ నిజామాబాద్

13-6-63 నుండి: సాధియా-బారంగాబాద్.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

8 వ సంయుక్త వారం

ఆకర్షణీయమైన సన్నివేశములతో ప్రేక్షకుల నానందపరచు చిత్రం.

అనుపమ ఫిల్మ్స్:

రఃడూ జోడూ

-: తెలుగు :-

★ జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, హేమలత, మణిమాల.

దర్శకత్వం: తిలక్. సంగీతం: సెంద్యాల.

కమల్- హైదరాబాద్ రాజేశ్వర్- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

4వ వారం శ్రీ రామా-కరంగల్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.



బాగా కుట్టుటకు తగిన

ఉషా

కుట్టు మిషనులు

తయారు చేయువారు:—

ది జైహింద్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్; కలకత్తా

ఇండియాకు సోల్ అమ్మకపు ఏజంట్లు:-

మెసర్స్: ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్, సికింద్రాబాద్ బ్రాంచిఆఫీసు ఫోన్:74873

తెలంగాణము సోల్ ఏజంట్లు:

నథూలాల్ జీ

గన్‌ఫౌండ్రీ హైదరాబాద్ ఫోన్: 35118 ★ మహాత్మాగాంధీరోడ్, పోలీస్ స్టేషన్ వద్ద సికింద్రాబాద్. ★ రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 72415. ★ నిజాం షాపింగ్ రోడ్, రిజిస్ట్రార్ సూపరింటెండెంటు ఎదుట హైదరాబాద్.

పిక్కుడపట్టి: గుల్షన్ హోటల్ వద్ద, హైదరాబాద్, మెదరబాహాలోడ్ - వరంగల్. ★ పెట్రోల్ పంపువద్ద మెదక్. (A. A)

పేరుపొందిన చికిత్స

జమ్మివారి లివర్‌క్యూర్

పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము

వ్యాధి లక్షణాలను అదిలోనే గుర్తించండి:

ఆకలి మందగించటం — అజీర్ణం — చిరాకుగా ఏడుస్తూండటం — కొంచెంగా జ్వరం — పొట్ట పెరగటం — మట్టిరంగుగా లేదా తెల్లగా విరేచనం.

జమ్మివారి డాక్టర్లు ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా వస్తారు. వివరాలకు వ్రాయండి:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

హెడ్ ఆఫీసు: మద్రాసు-4.

బ్రాంచీలు: బొంబాయి-4 — బెంగుళూరు-2 — కలకత్తా-7 — ఢిల్లీ-6 — మంగళూరు — లక్నో — నాగపూరు-1 — పాట్నా-4 — తిరుచిరాపల్లి-2 — విజయవాడ-3 — విజయనగరం.

శ్రీ వెంకటేశ్వర సైన్సు & ఆర్టు కళాశాల పాలెం

పి. యు. సి. (సైన్సు) తరగతులలో విద్యార్థులకు ప్రవేశము

శ్రీ వెంకటేశ్వర సైన్సు మరియు ఆర్టు కళాశాల, పాలెం, మహబూబునగరం జిల్లా నెలకొలుపబడినది. —విద్యార్థులకు పి. యు. సి. (సైన్సు) తరగతులలో ప్రవేశము లభించగలదు. ప్రవేశము కోరు విద్యార్థులు 0-50 న. పై.లు చెల్లించి కళాశాల కార్యాలయమునుండి దరఖాస్తు ఫారములు పొందవచ్చును. దరఖాస్తు ఫారములు పూర్తిచేసి, మెమోరాండముతోనవో 20 వ జూన్ 1963 వరకు కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేయవలసియుండును.

విద్యార్థులకు వసతి, భోజన సౌకర్యములుండగలవు.

ఇట్లు
టి. సుబ్రహ్మణ్యం
కార్యదర్శి

ఉత్తమ వినోదముతో ప్రేక్షకుల నానందపరచు సుహృత్తరమైన కథావస్తువు



తా: ఎన్. టి. రామారావు, కాంతారావు, కృష్ణకుమారి, రాజసులోచన, కన్నాంబ, రేలంగి, గిరిజ, మిక్కిలినేని పెరుమాళ్లు.

దర్శకత్వం: కె. వి. నాగభూషణం. సంగీతం: ఘంటసాల.

రాబోవు మార్పు:

కమల్ హైదరాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

మరియు మార్కండేయ వరంగల్ హనుమాన్ రాయ్‌చూర్

—ఈ స్టిండియా విడుదల.

ఆంధ్ర చలనచిత్ర చరిత్రలో అపూర్వం!

భానుమతి, జి. వరలక్ష్మి, ఎస్. జానకి, గుమ్మడి మొదలైన అగ్రశ్రేణి తారాగణంకలసి ఒకే చిత్రంలో నటించగా- అభిజ్ఞులు, ప్రభుత్వము, విమర్శకులుమెచ్చి బహుమతులు, అవార్డులు ఇచ్చిన జి. రామినీడు దర్శకత్వాన తయారైన ఉత్తమ కుటుంబ సమస్యా చిత్రం: ఈనెల 14 న విడుదల

STUDIO Roopkala

పగలు — గంటల ఆటతో ప్రారంభం

సాగర్ (హైదరాబాద్) ప్యారడైజ్ (సికింద్రాబాద్) ఎయిర్ కండిషన్డ్

—వాణి రిలీజ్

చలనచిత్ర కళాఖండముల నయగారిలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ కాంతారావు తీయబడిన గేవాకలర్ చిత్రం

పెహరా

4 వ సంయుక్త వారం

జమ్‌ఖుద్ మహల్ హైదరాబాద్. & అంజలి సికింద్రాబాద్.

ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు

సారియా వరంగల్ బిజ్ లామూర్ లక్ష్మి నాందేడ్

—అలంకార్ చిత్రా (డిస్ట్రిబ్యూటర్స్) లిమిటెడ్ విడుదల.

మొదటి పేజీ తరువాయి

మూడవ సంవత్సరం (ఓల్డు)

ఈక్రింది నెంబర్లుగల అభ్యర్థులు పరీక్ష స్వాధీనం చేసుకున్నారు:

173 174 175 176 177 178 179 180 181 182.

నాలుగవ సంవత్సరం

రెండవ శ్రేణిలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల రోల్ నెంబర్లు:

183 184 187 188 189 192 193 194 195 196 197 201 202 204 207 209 212 226 228 230 238 240 242 243 246 247 248 249 250.

ఈక్రింది నెంబర్లుగలఅభ్యర్థులు ఎదురుగా పేర్కొనబడిన అయా పేపర్లలో ఉత్తీర్ణులయ్యారు:

185 .... 1 మరియు 3.
186 .... 2 మరియు 3.
191 .... 3.
198 .... 1.
199 .... 3.
200 .... 3.
208 .... 1 మరియు 3.
205 .... 1 మరియు 2.
206 .... 2 మరియు 3.
211 .... 1.
213 .... 2.
214 .... 2 మరియు 3
215 .... 1 మరియు 3.
218 .... 2 మరియు 3.
219 .... 3.
220 .... 2 మరియు 3
222 .... 3.
223 .... 1.
224 .... 1.
225 .... 2.
227 .... 3.
229 .... 2 మరియు 3.
231 .... 2 మరియు 3.
234 .... 3.
241 .... 3.

పరీక్షల వివరాలు

1 .... ఎనిమల్ హస్బెండరీ.
2 .... మెడిసన్, మిడ్‌ఇన్ హెల్త్.
3 .... సర్జరీ.

ఆయుర్వేద మాధవి

నిటమిరులన్నియు గల మధుమేహ ఔషధం గుండెజబ్బు, చిరాకు, తలతిప్పి, అలసట తగ్గించి, గుండె, మెదడు, లివర్ బలహీనతలకు దివ్యౌషధం

(1) రామకృష్ణ చవాణ్
677- గాన్సీబజార్,
హైదరాబాద్-2

(2) శ్రీ వెంకటేశ్వర్
ఆయుర్వేదాలయం
254- హిమాయత్‌నగర్ చౌరస్తా,
హైదరాబాద్-1.

కావలెను

దిగువసుదాహరించిన స్టాఫ్ కావలెను

(1) ఉత్తర ప్రత్యుత్తరములు, ఆఫీసు దినచర్య పనిలో అనుభవంగల అకౌంటెంట్ - కమ్ టైపిస్టు.

(2) ఎవయిన అవసరమైన రిపేర్లకు సిద్ధమగుటకు సాంకేతికంగా మంచి నిపుణత అనుభవంగల ట్రాక్టర్ ఆపరేటర్ కమ్ మెకానిక్.

(3) నడుపుటలోను రిపేర్లలో మంచి అనుభవం గల మోటార్ సైకిల్ మెకానిక్ ఆటోమోబైల్ మెకానిజం ఆటోమొబైల్ మెకానిజం అనదగు యోగ్యతగా గుర్తించబడును.

పూర్వానుభవం కావలసినవేతనం పేర్కొనుచు దరఖాస్తు పంపవలెను.

లక్ష్మీ ఇంజనీరింగ్ కార్పొరేషన్
2-4-423/5, నారాయణగూడ,
హైదరాబాద్-29.

తగ్గింపు రేట్లపై

జూన్ 10, 11, 12, 13 తేదీలు

నటరాజ్ లో

ప్రతిరోజు సా॥ 2-30 గం॥ లకు ప్రత్యేక మ్యాట్నీ

విజయ వారి:

'చంద్రహారం' (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, శ్రీరంజని, రేలంగి.

14-6-63 (శుక్రవారం) విడుదల

హాస్యానేరంతో మిమ్ముల ఆశ్చర్యపరచు చిత్రం త్వరలోవస్తున్నది

బుందేల్ ఖండ్ ఫిలిమ్స్ సమర్పించు

"ముల్ జిమ్"

తా: ప్రదీప్ కుమార్, షకీల, ఎస్. ఎ. అన్సారి, నిలోఫర్, నస్రీన్, జానీవాకర్.

నిర్మాత అండ్ దర్శకుడు: ఎన్. ఎ. అన్సారి సంగీతం: రవి లిరిక్స్: షకీల్

పాలెస్-హైదరాబాద్.

శ్రీ సినీకార్పొరేషన్ విడుదల

నేటి రాత్రి

భలే రాముడు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి.

అలంకార్
సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-30, 9-30.

ఆంధ్రదేశమంతటా నూతన రికార్డు సృష్టించి మిమ్ముల నాకర్షించుటకై వస్తున్నది.

చిత్రకళా సమర్పించు:

కానిస్టేబుల్ కూతురు (తెలుగు)

తా॥ కృష్ణకుమారి, జగ్గయ్య, కాంతారావు, బాలసరస్వతి, గుమ్మడి, రమణారెడ్డి.

దర్శకత్వం: తాపీ చాణక్య.

తదుపరి మార్పు:

దీపక్ హైదరాబాదు మరియు రాజేశ్వర్ సికింద్రాబాదు

రామా-వరంగల్

—చిత్రలోక్ విడుదల.

Edited Printed and pblishedby N. Nrothm Reddy M. A. forthe Golkonda publication Ltd. at Golkonda printing press Hyderdbad (A. P.)